



# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 05, ఏప్రిల్ 2026 16 పేజీలు


## అవినీతి ఆరోపణల మధ్య రెవెన్యూ అధికారికి

# బదిలీ వేటు!

- ఫిర్యాదుల వెల్లువకు తలొగ్గిన యంత్రాంగం..
- అధికారిపై చర్యలు ఇల్లందులో చర్చనీయాంశమైన రెవెన్యూ వ్యవహారం
- మధ్యవర్తుల ప్రభావంపై ప్రశ్నలు.. ప్రజల్లో ఆగ్రహం
- భూ, ధృవీకరణ సేవల్లో లోపాలపై ఆరోపణలు వెల్లువ
- ఇంటెలిజెన్స్ దర్యాప్తుతో వేగం అందుకున్న వ్యవహారం
- బదిలీతో ఊపిరి పీల్చుకున్న స్థానిక ప్రజలు
- పూర్తిస్థాయి విచారణకు డిమాండ్..
- మరింత చర్యలపై ఎదురుచూపు

5లో

ఇల్లందు ప్రభాతవార్త : ఇల్లందు సబ్‌డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఓ రెవెన్యూ అధికారిపై వచ్చిన అనేక ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారులు శనివారం చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ప్రజల నుంచి అందిన పిర్యాదులు, వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తరువాత బదిలీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విధుల్లో నిర్లక్ష్యం ఆరోపణలు స్థానిక ప్రజల ప్రకారం, సంబంధిత అధికారి కార్యాలయానికి సమయపాలన పాటించకపోవడం, సేవల కోసం వచ్చిన వారిని ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితులు ఏర్పడినట్లు ఆరోపణలు వినిపించాయి.

### నాలుగేళ్ల తర్వాత నాణ్యత గుట్టురట్టు.. అక్కరకు రాని అనంతారం చెక్‌డ్యాం



తాము ఏనాడూ దీనివల్ల బాగుపడ లేదంటూ నిందలు

ఉన్నత స్థాయి విచారణ జరపాలంటున్న గిరిజనులు

2లో

# అవినీతి పారుదల !?

- డ్యాం లో చుక్కనీరు నిల్వఉంటే ఒట్టు
- నిత్యం బాడీవాల్ కింద నుంచి లీకయిపోతున్నది
- ఇరిగేషన్‌పై దుమ్మెత్తిపోస్తున్న స్థానిక రైతులు
- రూ.కోట్ల నాబార్డ్ నిధులు వృథా
- ఈ ఆరోపణ చేస్తున్నది లబ్ధిదారులే
- మిగిలిన ఐదు నిర్మాణాల సంగతేంటో
- ఇసుకమేటే లీకుకు కారణమంటూ చిలకపలుకులు
- పత్తా లేని ఇరిగేషన్ ఇంజనీర్లు

అశ్వారావుపేట ప్రభాతవార్త కోటాను కోట్ల నాబార్డ్ నిధులతో నీటి పారు దల ఇంజనీర్లు నాలుగేళ్ళ క్రితం అశ్వారావుపేట మండ లంలో నిర్మించిన "చెక్‌డ్యాం నాణ్యతా భాగోతం" క్రమేపీ వీధిన పడుతున్నది. అనంతారం పెదవాగు మీద వీళ్ళు 2020లో దీన్ని కట్టారు. కాగా ప్రభాతవార్త దీని పరిస్థితిని గమనించేం దుకు స్థానిక లబ్ధిదారుల సమాచారం మేరకు మొన్న 2 వ తారీఖున అక్కడికి వెళ్ళగా డ్యాం లో నీటినిల్వ లేకుండా బయటకు లీకయిపోతున్నది.

# రెచ్చిపోయిన మట్టి మాఫియా

### అధికారులను అడ్డగించిన మట్టి మాఫియా... తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఇద్దరు జి.పి.ఓ.లు



సత్తుపల్లి ప్రభాతవార్త అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్న మట్టి మాఫియా ముఠా ఆగడాలు రోజురోజుకీ మితి మీరుతున్నాయి. గత వారం రోజుల క్రితం మట్టితోల కాలు జరిపి తాటి చెట్టు అంత లోతు గోతులు మయంగా ఉన్న వాటిలో ఉన్న నీటిలో గత వారం రోజుల క్రితం అట్టి గోతుల్లో ఇద్దరూ విద్యార్థులు ఈతకెళ్లి మృత్యువాత గురైన సంఘటన విధితమే. అయినప్పటికీ మట్టి మాఫియా వారి తవ్వకాలు ఆపకుండా కొనసాగుతూనే ఉన్నారు.

2లో



### ప్రతి అధికారి ప్రజల సమస్యలపై

# వెంటనే స్పందించాలి

### క్షేత్రస్థాయిలో వివిధ శాఖలను తనిఖీ చేసిన కలెక్టర్ అంకిత్

ఆళ్లపల్లి ప్రభాతవార్త: మండలంలో శనివారం జిల్లా కలెక్టర్ అంకిత్ విస్తృత స్థాయి క్షేత్రస్థాయిలో అన్ని శాఖలను తనిఖీ చేసి రైతులు వేసిన వ్యవసాయ భూములలో పామాయిల్ తోటలను పరిశీలించిన ఘనత మొదట కలెక్టర్ అని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతవరకు వచ్చిన కలెక్టర్లలో మొదటి వ్యక్తి అంకిత్ కలెక్టరే నని క్షేత్రస్థాయిలో వైద్య విద్య ఎంపీడీవో రెవెన్యూ వ్యవసాయం శాఖలను తనిఖీ చేయడమే కాకుండా క్షుణ్ణంగా విస్తృతంగా క్షేత్రస్థాయిలో ఆ శాఖలలో పరిస్థితులను స్థితిగతులను జరుగుతున్న పరిస్థితులను ప్రజలకు ప్రభుత్వం నుండి ప్రభుత్వ అధికారుల నుండి వారికి ఉన్న సమస్యలపై ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కటి అందుతున్నాయా లేదా పరిశీలిస్తున్నారా లేదా అనే కోణంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడం వలన హర్షం వ్యక్తం చేశారు.

2లో

# "అవినీతి" పారుదల !?

నాలుగేళ్ల తర్వాత నాణ్యత గుట్టురట్టు
అక్కరకు రాని అనంతారం చెక్‌డ్యాం
డ్యాం లో చుక్కనీరు నిల్వఉంటే ఒట్టు
నిత్యం బాడీవాల్ కింద నుంచి లీకయిపోతున్నది
ఇరిగేషన్‌పై దుమ్మెత్తిపోస్తున్న స్థానిక రైతులు
తాము ఏనాడూ దీనివల్ల బాగుపడలేదంటూ నిందలు
రూ.కోట్ల నాబార్డ్ నిధులు వ్యర్థం
ఈ ఆరోపణ చేస్తున్నది లబ్ధిదారులే
మిగిలిన ఐదు నిర్మాణాల సంగతేంటో
ఇసుకమేటే లీకుకు కారణమంటూ చిలకపలుకులు
పతా లేని ఇరిగేషన్ ఇంజనీర్లు
ఉన్నతస్థాయి విచారణ జరపాలంటున్న గిరిజనులు

**అశ్వారావుపేట/ప్రభాతవార్త :** కోటానుకోట్ల నాబార్డ్ నిధులతో నీటిపారుదల ఇంజనీర్లు నాలుగేళ్ళ క్రితం అశ్వారావుపేట మండలంలో నిర్మించిన "చెక్‌డ్యాం నాణ్యతా భాగోతం" క్రమేపీ వీధినపడుతున్నది. అనంతారం పెదవాగుమీద వీళ్ళు 2020లో దీన్ని కట్టారు. కాగా ప్రభాతవార్త దీని పరిస్థితిని గమనించేందుకు స్థానిక లబ్ధిదారుల సమాచారం మేరకు మొన్న 2 వ తారీఖున అక్కడికి వెళ్ళగా డ్యాం లో నీటినిల్వ లేకుండా బయటకు లీకయిపోతున్నది. వాగుల మీద ప్రవాహ ఉధృతికి అడ్డంగా ఇలాంటి ఆనకట్టలు కట్టడానికి ప్రధాన ఉద్దేశ్యం ఏమంటే.,ఈ బాడీవాల్ ని దాటుకుని నీరు అవతలికి (అప్‌స్ట్రీం) తుళ్ళిపోయింది పోగా (స్పిల్‌వేమీదుగా) మిగిలింది ఈ చెక్‌డ్యాం లో నిల్వ ఉండిపోవాలనే. తద్వారా పశువులకు తాగునీరు.,అలానే అత్యయిక పరిస్థితుల్లో రైతుల సాగునీటి అవసరాలు.,భూగర్భజలాల పెంపు వంటి మహోన్నతాశయంతో ఇలాంటి వాటిని డిజైన్ చేసి.,కోటానుకోట్ల నిధులను కేటాయించి.,ఇరిగేషన్ ఇంజనీర్ల చేతికి ఈ నిర్మాణ బాధ్యతని అప్పగిస్తే.,తీరా జరుగుతున్నదేమిటి. ఫట్టుమని నాలుగేళ్ళు నిండలేదు.,ఈవిధంగా చెక్‌డ్యాంలు నిర్వీర్యమైపోతే వీళ్ళని ఏమనాలి. తెలంగాణా ఇరిగేషన్ ఏక్ట్ 1357 ఫసలీ ప్రకారం నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలకనుగుణంగా ఏదేని చెక్‌డ్యాం నిర్మాణం జరిగి ఉన్నట్లయితే.,దీంతోబాటు తదనుగుణ సకాల మైంటెనెన్స్ కూడా తోడయితే ఆ డ్యాం గరిష్ఠంగా 60 ఏళ్ళపాటు చెక్కుచెదరకుండా దాని పని అది సమర్ధవంతంగా చేసుకుంటుందని చెప్పబడింది. కానీ నాలుగేళ్ళు పైబడగానే ఇలా లీకయిపోతున్నదంటే(నిజంగా ఇది లీకే అయితే) నాణ్యత ఎంత దారుణంగా ఘోరంగా ఉన్నదో మళ్ళీ చెప్పక్కర్లేదు.

### మాకు ఏనాడూ ఉపయోగపడలేదు : అనంతారం రైతులు

పేరుకి ఇది ఉన్నట్లేగానీ.,నిర్మాణం జరిగిన నాటినుంచీ ఈ రోజు దాకా దీనివల్ల తాము ఏవిధమైన ప్రయోజనాలూ పొందలేదని అనంతారం గ్రామానికి చెందిన వేరుశనగ పండించే గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. డ్యాం లో అసలు నీరు నిల్వ ఉండదనీ.,కట్టిన తొలి ఏడాది తర్వాతే పునాదుల నుంచి బయటకు పోవడం మొదలైందని వారు చెబుతూ కేవలం మొక్కుబడిగా నిర్మించారని, ఇంజనీర్లు కాంట్రాక్టర్ల ప్రయోజనాలకు తప్ప ఇది పైసాకి పనికిరాదని తీవ్రస్వరంతో ఆరోపించారు. కట్టేసిన తర్వాత బిల్లులు భోంచేసిన కాంట్రాక్టర్లు గానీ.,ఇంజనీర్లు గానీ మళ్ళీ ఇటువైపు ఆరోజు దాకా తిరిగి చూడలేదని.,పరిస్థితి ఇలా ఉన్నదని పనిగట్టుకుని సంబంధిత ఇంజనీర్లకు రెండేళ్ళక్రితం దాకా ఫిర్యాదులు చేసినా ఫలితం శూన్యమైందన్నారు. ఇక విసిగి వేసారి వదిలేశామని నిట్టూర్చారు. ఈ స్ట్రక్చర్ అసలు ఎలా ఉంది.,దీనికేమమైనా సమస్యలుంటే అవి ఎందుకు వచ్చాయి.,వాటిని ఎలా సరిచేయాలి.,అనే కనీస స్పృహ స్థానిక ఇరిగేషన్ విభాగానికి లేదని దీన్నిబట్టి తేలిపోతున్నది. మరీ ఇంతిలాటి బాధ్యతారాహిత్యం కారణంగానే వీళ్ళవల్ల పెదవాగు ప్రాజెక్ట్ నాశనమైందనే భావన ఉన్నది.



### ఇంజనీర్ పొంతనలేని వాదన

చెక్‌డ్యాం ల్లో ఇలా లీకయిపోవడాన్ని ఇంజనీరింగ్ పరిభాషలో "సీపేజ్ లేదా పిపింగ్" అంటారు. "అసోసియేషన్ ఆఫ్ స్టేట్ డ్యాం సేఫ్టీ" వారి జర్నల్లో పొందుపరచిన వివరాల ప్రకారం "బాడీవాల్" లేదా "కటాఫ్‌వాల్" భాగంలో "ఫౌండేషన్ సీల్ ఫెయిల్" కారణంగా చెక్‌డ్యాంల్లో నీరు నిల్వ ఉండకుండా బయటకు లీకయిపోతుందని.,ఇలా అవతలి వైపు వెళ్ళిపోతున్న నీరు "మడ్డితో" కూడి ఉన్నట్లయితే ఇది ఖచ్చితంగా డ్యాం నుంచి దాని పునాది భాగాల్లోని లీకులుగానే పరిగణించాలని ఆ జర్నల్లో స్పష్టంగా చెప్పారు. అంతేకాదు మట్టిపార్టికల్స్ (ఇంటర్నల్ ఎరోసిన్) ని పరీక్షించినా ఇది లీకా కాదా అనే నిర్ధారణకు ఇంజనీర్లు రావచ్చని అందులో చెప్పారు. అన్నింటికన్నా వాళ్ళు ఇచ్చిన ముఖ్య సూచన ఏమంటే..,సమస్యని ఎంత త్వరగా గుర్తిస్తే అంత త్వరగా సమర్ధవంతంగా మళ్ళీ లీకులు రాకుండా మరమ్మతులు చేయవచ్చనేది. కానీ మన ఇంజనీర్లకు ఇవేమీ పట్టవు. అనంతారం చెక్‌డ్యాం కట్టాక నాలుగేళ్ళు గడిచిపోయాక ప్రభాతవార్త అక్కడికి వెళ్ళి పరిశీలిస్తే తప్ప జరిగిన ఘోరం బయటి ప్రపంచానికి తెలియలేదు. ఆరోజు ఎగ్జిక్యూట్ చేసిన ఇరిగేషన్ ఎఈ కృష్ణకు ఈ విషయాన్ని చెబితే ఆయన వాదన చాలా హాస్యాస్పదంగా ఉన్నది. డ్యాం లోపలి బాగంలో "ఇసుక మేట" వేసిందని.,దీనివల్ల డ్యాం అడుగు పునాదుల్లోంచి నీరు లీకయిపోతున్నదంటారాయన. అసలిదేమైనా అతుకుతున్నదా. రిజర్వాయర్ లోపల పూడిక పేరుకుంటే.,నీటినిల్వ శాతం తగ్గుతుంది తప్పా.,ఈ పూడిక కారణంగా ఆనకట్టల అడుగు నుంచి రిజర్వాయర్లో ఉండాల్సిన నీరు లీకవుతుందంటే మరి ఆయన ఆలోచన ఏమిటో ఎవరికీ అర్ధంకాలేదు. పైగా ఇక్కడి చెక్‌డ్యాం పునాదుల్లో అడుగుభాగాన బండరాయి ఉన్నదని, అందువల్ల ఎట్టిపరిస్థితుల్లోనూ లీకవడానికి అవకాశం లేదని ధీమాగా చెబుతున్నారు. ఈ మండలంలో ఆ సంవత్సరాల్లో నాబార్డ్ నిధులతో ఆసుపాక, అనంతారం, గాండ్లగూడెం, మామిళ్లవారిగూడెం (కోతులవాగు), దురదపాడు, దిబ్బగూడెం, ప్రాంతాల్లో మొత్తం ఆరుచోట్ల ఇలాంటి చెక్‌డ్యాంల నిర్మాణాలు జరిగాయి. అందులో ఈ అనంతారం ఒకటి. ఇన్నేళ్ళ తర్వాత పనిగట్టుకుని పత్రికలవారు గమనించాకే విషయం వెలుగు చూసింది. అనంతారం డ్యాం ఖచ్చితంగా లీకే అనేది ప్రస్తుతానికి రైతుల ఆరోపణ. అది లీకా కాదా తేల్చాల్సింది నిపుణుల బృందం. తత్తిమా ఐదింటి నాణ్యతపైనా ప్రభాతవార్త అధ్యయనం చేసి వివరాలందిస్తుంది. ఈనేపథ్యంలో అశ్వారావుపేట ఇరిగేషన్ విభాగం ఎలా స్పందిస్తుందో చూడాలిమరి.

## రెచ్చిపోయిన మట్టి మాఫియా

### అధికారులను అడ్డగించిన మట్టి మాఫియా...

### తృటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ ఇద్దరు జి,పి,ఓ,లు...

**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త** అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తోలకాలు జరుపుతున్న మట్టి మాఫియా ముఠా ఆగడాలు రోజురోజుకీ మితి మీరుతున్నాయి. గత వారం రోజుల క్రితం మట్టితోల కాలు జరిపి తాటి చెట్టు అంత లోతు గోతులు మయంగా ఉన్న వాటిలో ఉన్న నీటిలో గత వారం రోజుల క్రితం అట్టి గోతుల్లో ఇద్దరూ విద్యార్థులు ఈతకెళ్లి మృత్యువాత గురైన సంఘటన విధితమే. అయినప్పటికీ మట్టి మాఫియా వారి తవ్వకాలు ఆపకుండా కొనసాగుతూనే ఉన్నారు. సమాచారం మేరకు మట్టితోలకాలను ఆపటానికి వెళ్లిన రెవెన్యూఅధికారులను సైతం అడ్డగించి ఆగకుండా వెళ్ళిన సంఘటన సత్తుపల్లి మండలం నారాయణపురం గ్రామంలో శనివారం వెలుగు చూసింది. గ్రామ సమీపంలోని మట్టి తవ్వి వస్తున్న జెసిబి ని సాయిబాబా గుడి ప్రాంతంలో ఆపే ప్రయత్నం చేసిన ఇద్దరు జిపిఓలను జెసిబి ని ఆపకుండా ఎదిరించి వారి ద్విచక్ర వాహనాన్ని తగిలించుకుంటూ వెళ్లడంతో అప్రమత్తంగా ఉన్న ఇద్దరు జాగ్రత్తపడటం వల్ల తృటిలో ప్రాణాప్రాయం నుంచి తప్పుకున్నారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నట్లయితే ద్విచక్ర వాహనంతో పాటు ఇద్దరూ జెసిబి కిందపడి ప్రాణనష్టం జరిగి ఉండేదని ఆ ఇద్దరూ జీపీఓలు విలేకరుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం బేతుపల్లి రెవిన్యూ నారాయణపురం గ్రామా సమీపంలో జెసిబి సహాయంతో మట్టి తవ్వి దాదాపు ఐదు ట్రాక్టర్లతో గత కొన్ని రోజులుగా మట్టి గంగారం ,పాకలగూడెం, తదితర గ్రామాల్లోని రోడ్లకు, గృహాల అవసరాలకు ఒక్కొక్క ట్రాక్టర్ 600 రూపాయల చొప్పున అమ్ముకొని సొమ్ములు చేసుకుంటున్నట్లు తెలిపారు. మట్టి మాఫియా తోలకాలు సమాచారం తహసిల్దార్ కుందూరు లక్ష్మికి తెలపడంతో ఆమె ఆదేశాల మేరకు బెతుపల్లి గ్రామ పరిపాలన అధికారి,( జిపిఓ) నాగేశ్వరరావు, తాళ్లమడ గ్రామ పాలన అధికారి (జిపిఓ) లక్ష్మయ్యలు జెసిబి ని ఆపటానికి వెళ్ళగా అధికారుల్ని అడ్డగించి ఆపకుండా జెసిబి వెళ్లటం మట్టి మాఫియా ఏ విధంగా ఉందో ఈ సంఘటన బట్టి తేటతెల్లమవుతుంది. విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడ్డగించటాన్ని తాసిల్దార్ కుందూరు లక్ష్మీ తీవ్రంగా పరిగనిస్తున్నట్లు వారు విలేకరులకు తెలిపారు.





### ప్రతి అధికారి ప్రజల సమస్యలపై

# వెంటనే స్పందించాలి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మొదటిగా కలెక్టర్ అనంతోగు గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను స్వయంగా లబ్ధిదారి ఇంటికి వెళ్లి ఇంటి నిర్మాణం ఏ స్థాయికి చేరాయో పరిశీలించారు. దానితో పాటుగా ఇంటి నిర్మాణ పనులలో నాణ్యత లోపాన్ని దానికి వాడే రాడ్డును సామాగ్రిని పరిశీలించి నాణ్యత లోపం జరగవద్దని నిర్దేశిత గడువులో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలని పరిశీలించి పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతి గదులను పరిశీలించి ఆ విద్యార్థులతో విద్య బోధనలపై పాఠశాలలో కిచెన్ స్టోర్ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఏర్పాటు చేయడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తడం జరగవద్దని సిబ్బందికి ఆదేశించారు. నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని వారన్నారు. పాఠశాలలో విద్యుత్ సమస్య ఉందని తెలియడంతో ఇన్వర్టర్ ఏర్పాటు చేపిస్తామని సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి వైద్యశాలలో ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్ విభాగాలు ల్యాబ్ మందులు పరిశీలించి రోగులతో ప్రత్యేకంగా మాట్లాడి వైద్యశాలలో వైద్యసేవలపై ఆరా తీశారు. అవసరమైన అన్ని మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండాలని వాటి సరఫరా పై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు ఆస్పత్రిలో పరికరాలు పరిశుభ్రంగా ఉండాలని 108 అంబులెన్స్ సేవలను కూడా పరిశీలించి అత్యవసర సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ భూమిలో వ్యవసాయ రైతులు వేసిన పామాయిల్ తోటలను పరిశీలించి రైతు సాగు చేసే విధానం దిగుబడి ఆదాయం వంటి అంశాలపై రైతులతో చర్చించారు. ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు స్థిరమైన ఆదాయం పొందే అవకాశాలు ఉన్నాయని పేర్కొంటూ ఆధునిక సాగు పద్ధతులను అవలంబించాలని సూచించారు మండలంలో 400 ఎకరాలకు గాను 290 ఎకరాలలో పామాయిల్ సాగు పూర్తి అయిందని అధికారులు తెలియజేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి కార్యాలయంలో అధికారులపనితీరును ప్రజలకు అందిస్తున్న సేవలపై సమీక్షించారు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించడంలో అధికారులు దృష్టి సారించాలని భూభారతి పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించి వాటిపై సమగ్ర నివేదికలను అందజేయాలని అధికారులను ఆదేశించారు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఎండాకాలంలో గ్రామాలలో నీరు ఎద్దడి ఎక్కువగా ఉండటంతో ప్రజలకు తాగునీటి స్థితిగతులపై అధికారులు అడిగి తెలుసుకున్నారు మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా సక్రమంగా జరుగుతుందా లేదా గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య ఉంటే తక్షణమే అధికారులు స్పందించి త్రాగునీటి సమస్య ఉండకూడదని వాటర్ ట్యాంకులు పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు గ్రామాలలో పారిశుద్ధ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని లేకపోతే డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నదని హెచ్చరించారు పాగింగ్ యంత్రాల వినియోగంపై కూడా అడిగి తెలుసుకున్నారు కొన్ని గ్రామాలలో మొబైల్ సిగ్నల్ లేవని గుర్తించారు. వ్యవసాయ రంగంపై సమీక్షలో మండలంలో సాగుఅవుతున్న పంటలు వివరాలను అడిగి తెలుసుకుని నీటి లభ్యత భూగర్భ జలాల పరిస్థితి బోర్ల ద్వారా అధికారులను అడిగి తెలుసుకున్నారు మహిళా సంఘాలను బలోపేతం చేసి ప్రతి మహిళను సంఘాలలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు ఉపాధి హామీ పనులను పురోగతిని కూడా సమీక్షించారు. విద్యార్థులకు విద్య శాఖపై సమీక్ష సందర్భంగా మధ్యాహ్న భోజన పథకంలో మండలంలో ఉన్న అన్ని పాఠశాలలు మెనూ పాటించకపోవడంతో ఆహార నాణ్యత లోపాలు ఉన్నాయని తమ పరిశీలనలో వచ్చాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే ఎంఈఓ అన్ని పాఠశాలను తనిఖీ చేయాలని నిరంతరం తనిఖీలు చేస్తూనే ఉండాలని నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని లేనియెడల నీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ ని హెచ్చరించారు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు. త్రాగునీరు పారిశుద్ధం విద్య వైద్యం వ్యవసాయం వంటి అన్ని రంగాలలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఏది ఏమైనప్పటికీ క్షేత్రస్థాయిలో విస్తృతంగా అన్ని శాఖల కార్యాలయాలను తనిఖీలు చేసి కార్యాలయాలలో జరుగుతున్న స్థితిగతులపై అన్ని వివరాలు తెలుసుకొని అధికారులను ప్రజల సమస్యలపై విద్యా వైద్యం తాగునీరు విద్యుత్ వ్యవసాయం పారిశుద్ధం ప్రతి ఒక్కదానిపై అధికారులు అందుబాటులో ఉండాలని క్షేత్రస్థాయిలో కూడా పరిశీలించాలని ఆదేశించడంతో ప్రజలు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కలెక్టర్ గారు మా మండలంలో ప్రజలకు సంబంధించిన సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు ముందు ఇంకా పరిశీలించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీను ప్రత్యేక అధికారి లాల్ చంద్ ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ హెల్త్ ఎడ్యుకేటర్ రమాదేవి వివిధ శాఖల అధికారులు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అన్నదాన కార్యక్రమం

*తల్లాడ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ మహాలక్ష్మమ్మ మద్దిరావమ్మ ల జాతరను పురస్కరించుకుని మూడవ రోజు అన్నదాన



కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. జాతరను పురస్కరించుకుని రెండు రోజుల నుంచి ఆలయ ఆవరణలో మూడో రోజు అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటి చైర్మన్ దొడ్డా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించగా కార్యక్రమానికి ముందుకు కాపాకు స్వాగతం పలికారు. కార్యక్రమానికి ముందు మహిళలు బోనాలెత్తుకుని సాంప్రదాయ వస్త్రాలతో, బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటి డైరెక్టర్ మారెళ్ళ దేవేందర్‌రావు, దొడ్డా చిన్న శ్రీనివాసరావు, తుమ్మలపల్లి వెంకటయ్య, దుగ్గినేని సత్యమయ్య, దొడ్డా శంకరయ్య ప్రారంభించారు.

## ఏసిపిను సన్మానించిన సరికొండ

*తల్లాడ, ఏప్రిల్ 04, ప్రభాతవార్త*



ఇటీవల వైరా ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఎస్. సారంగపాణిను తల్లాడకు చెందిన హోటల్ అధినేత సరికొండ అప్పలరాజు సన్మానించారు. శనివారం ఏసిపి జన్మదినం కావడంతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం

*కారేపల్లి: ఏప్రిల్ 4ప్రభాత వార్త*

సింగరేణి మండలంలోని పేరుపల్లిలో గురువమ్మ తల్లి సర్వయ్యల కళ్యాణం శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగాపచ్చని తోరణాలతో గురవమ్మ తల్లి దేవాలయం కళకళలాడగా, పూజారి తూములూరు వెంకట శాస్త్రి, శ్రీను ల ఆధ్వర్యంలో పూల పందిరి



,పచ్చని తోరణాలు, మంగళ వాయిద్యాలు ,వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి కళ్యాణాన్ని అత్యంత వైభవంగా, కమనీయంగా, కన్నుల పండువగా జరిపించారు. ఈ సందర్భంగా వారు అమ్మ వారి కల్యాణం విశిష్టతను భక్తులకు వివరించారు. ఆలయ ధర్మకర్తలు పరస రాధా కిషన్ రావు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణోత్సవంతో ఆలయ ప్రాంగణం భక్తుల తో నిండిపోయింది.ఈ కార్యక్రమంలో రావూరి శ్రీనివాసరావు మల్లెల నాగేశ్వరరావు ఆలయ కమిటీ చైర్మన్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ కే లోతు యుగంధర్ బుడిగ సత్యనారాయణ బోళ్ల గురవయ్య పుట్టా నాగేశ్వరరావు బండారి ఉపేందర్ నల్ల మూతి కోటేశ్వరరావు శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు మహాధర్నాను విజయవంతం చేయండి

### రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరావు

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా కార్యక్రమం ఈనెల 6న జరుగుతుందని తెలంగాణ రైతు సం ఘం రాష్ట్ర నాయకులు నున్న నాగేశ్వరరా వు అన్నారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రా లు ఏర్పాటు చేయాలని,మార్క్ ఫెడ్ ద్వా రా కొనుగోలుకు తక్షణమే ప్రభుత్వం చర్య లు తీసుకోవాలని శనివారం కామేపల్లిలో నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయ న పాల్గొని ప్రసంగించారు.భూభారతి, సాదా బైనామా ఓపెన్ చేసి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా వెం టనే ఏర్పాటు చేయాలని,సాగర్ జలాల నీరు ఈ నెల చివరి వరకు రైతులకు అం దించి పంటలను ఆదుకోవాలని డిమాం డ్ చేశారు.సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుర్గి కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయ కులు తాళ్లపల్లి కృష్ణ,రైతు సంఘం నాయ కులు చెరుకుమల్ల కుటుంబరావు,వర్మ త దితరులు పాల్గొన్నారు.




## క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం

### కొరకు ప్రజా బాట కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

క్షత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కా రం కోరుతూ ట్రాన్స్ కో ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు తెలిపారు. కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామం లో సర్పంచ్ మాలోత్ కిషన్ నాయక్, వి ద్యుత్ వినియోగదారులు, గ్రామస్తుల భా గస్వామ్యం శనివారం ప్రజా బాట కార్యక్ర మాన్ని నిర్వహించారు.వినియోగదారుల కు నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలు అందించడం జరుగుతుందన్నారు.అం దులో భాగంగానే బర్లగూడెం, కొత్త తండా గ్రామాలలో అదనపు ట్రాన్స్ఫార్మర్లను కూడా అమర్చడం జరిగిందని వివరించా రు.విద్యుత్ శాఖ అందించే సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకో వాలని ఈ సందర్భంగా సర్పంచ్ కిషన్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, వినియో గదారులు, రైతు లు,గ్రామస్తులు పాల్గొన్నారు.







## లారీ ట్రాక్టర్ ఢీ ,యువకుడు మృతి.

*అశ్వాపురం, ప్రభాతవార్త ,ఏప్రిల్ 04::*

అశ్వాపురం మండలంలో శుక్రవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటనలో బొజ్జా హేమంత్ అనే యువకుడు మృతి చెందాడు.మణుగూరు–కొత్తగూడెం ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి సుమారు 11.30 నిమిషముల సమయంలో మల్లెల మడుగు లోని మల్లికార్జున స్వామి గుడి ఎదురుగా ఈ ప్రమాదం జరిగింది.మృతుని తండ్రి మొరంపల్లి బంజర గ్రామపంచాయతీకి చెందిన బొజ్జా బొజ్జయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కరకగూడెం మండలం అనంతరం గ్రామంలో సున్నం బస్తాలు దిగుమతి చేసి మోరంపల్లి బంజరకు వెళ్తున్న ఏపీ 20 ఎఎం 3754 నెంబర్ గల ట్రాక్టర్ ఇంజన్ వెనుక తొట్టిని మణుగూరు వైపు నుండి కొత్తగూడెం వైపుగా వెళ్తున్న ఏపీ 24 టీబి 1318 నెంబర్ గల లారీ అతివేగంగా,అజాగ్రత్తగా,వేగాన్ని అదుపుచేయలేక ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ట్రాక్టర్ పై ప్రయాణిస్తున్న వ్యక్తి హేమంత్ ఎగిరి కింద పడిపోగా అతివేగంతో లారీని నడుపుతున్న లారీ డ్రైవర్ వేగాన్ని నియంత్రించలేక అతనిని లారీ ముందు భాగంలో టైరు కొంతదూరం ఈడ్చుకెళ్ళగా ఆ యువకుడు టైరు కింద నలిగి అక్కడికక్కడే మృతిచెందాడు.లారీ డ్రైవర్ లారీ నీ సంఘటనా స్థలంలో వదిలేసి పరారయ్యాడు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను నియంత్రించి,వివరాలను సేకరించి ప్రమాదానికి గురైన వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించి హేమంత్ మృత దేహాన్ని మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు.శనివారం తండ్రి బొజ్జయ్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి మృత దేహాన్ని కుటుంబసభ్యులకు అప్పజెప్పారు.అశ్వాపురం సిఐ జి అశోక్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## సింగరేణి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలి

### సిపిఎం డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం

*కారేపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

సీతారామ ప్రాజెక్ట నీళ్లను సింగరేణి కామేపల్లి మండలాలకు అందించాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం పార్టీ చీమలపాడు ప్రాంత ఉద్యమ నేత, సిపిఎం సీనియర్ నాయకులు రాచర్ల జయరామయ్య 30వ వర్ధంతి సభ పార్టీ మండల కమిటీ సభ్యులు అజ్మీర్ శోభన్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు అందులోనూ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక రెవెన్యూ వ్యవసాయ శాఖ మంత్రులుగా కీలకమైన పదవులు అనుభవిస్తూ ఏజెన్సీ మండలాలకు నీరు అందించడంలో విఫలమయ్యారని విమర్శించారు. తమ సొంత నియోజకవర్గాలకు నిధులు కేటాయిం చడంనీళ్లు తీసుకెళ్లడం వంటి పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని అన్నారు.. గిరిజన మండలాలు అందునా పేదరికం తో విలవిలాడుతూ అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న ప్రజానీకానికి అభివృద్ధి చేయకపోవడం ఎంతవరకు సమంజసం మన్నారు. ఈ మండలాలకు గిరిజన శాసనసభ్యులు ఉండి సాగునీరు అందించకపోవడం లొంగుబాటుకు, స్వార్థ ప్రయోజనాలకు తార్కానమని తెలిపారు. చీమలపాడు ప్రాంతంలో కాలువల నిర్మాణానికి భూములు తీసుకుంటూ 2013 నిర్వాసితుల చట్టాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయడం లేదని ఇది గిరిజనులకు అన్యాయమేనని ఆయన తెలిపారు. పత్తి మిర్చి పంటలు దెబ్బతిని ఎక్కువ మంది రైతులు మొక్కజొన్న పంట వేశారని పంట కొనుగోలుకు ఎక్కువ కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అర్హులైన వారందరికీ ఇందిరమ్మలు ఇవ్వాలని లేని ఎడల ఉధృతమైన పోరాటాలు నిర్వహిస్తామని బుక్క వీరభద్రం హెచ్చరించారు. స్థూపం వద్ద జెండాను భూక్య వీరభద్రం ఎగురు వేశారు. ఈ వర్ధంతి సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే నరేంద్ర, మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవిబాబు, వల్లబోయిన కొండలరావు, సీనియర్ నాయకులు ఎర్రిపోతు భద్రయ్య,మన్నెం బ్రహ్మయ్య, రాచబంటి పుల్లయ్య, పోతురాజు చందర్రావు,శాఖ కార్యదర్శిలు సురభాక సర్వయ్య, బానోత్ కిషన్, భానోత్ మంగీలాల్, రాచర్ల రణధీర్, షేరు వెంకటేశ్వర్లు, లలితమ్మ, మచ్చర్ల రమేష్, గోకినపల్లి భారత లక్ష్మీ ౣ, రాచర్ల నాగమణి, రాచర్ల జాలమ్మ, రాచర్ల రాంబాబు, సురభి ఉపేందర్, మాలోత్ హనుమ, భూక్య శ్రీను పాల్గొన్నారు



# దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన శిక్షణ గ్రూప్ వన్ డిప్యూటీ కలెక్టర్లు





**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** రెండు రోజుల పర్యటన నిమిత్తం భద్రాచలం ఏజెన్సీ ఏరియా పరిధిలోని గ్రామాలలో పర్యటించడానికి ఐటీడీఏ పీవో బి రాహుల్ సూచనల మేరకు దుమ్ముగూడెం మండలంలోని లింగాపురం గ్రామానికి రావడం జరిగిందని శిక్షణ గ్రూప్ వన్ డిప్యూటీ కలెక్టర్ల బృందం సభ్యుడు రాజ్ కుమార్ అన్నారుశనివారం దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురం జిపిఎస్ పాఠశాలను ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు అనంతరం గ్రామస్తులతో గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామ సర్పంచ్, గ్రామస్తుల ద్వారా అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా గ్రామంలో మంచినీటి వసతి గిరిజనులకు అందుతున్న వైద్య సేవలు పాఠశాలల్లో చిన్నారులకు అందుచున్న విద్య అంగనవాడి సెంటర్లో చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ గర్భిణీలకు పౌష్టికాహారం బాలామృతం భూ సమస్యలు పిసా చట్టం అమలు రోడ్డు సౌకర్యం ఇందిరమ్మ ఇండ్లు తదితర సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని గిరిజన గ్రామాలలో రెండు రోజుల శిక్షణ నిమిత్తం పలు గ్రామాలలో పర్యటిస్తున్నామని ఈ గ్రామంలోని సమస్యలను పూర్తిస్థాయిలో అవగతం చేసుకోవడం జరిగిందని సమస్యలన్నీ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తామని అన్నారు అనంతరం లక్ష్మీ ౖ నగరం గ్రామంలో ఉన్న రేగుబల్లి వన్ ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థినులతో కలిసి భోజనం చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనము అందిస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు అలాగే విద్యార్థినిలకు ఏమైనా సమస్యలు ఉన్నది లేనిది తెలుసుకొని పదవ తరగతి పిల్లలతో తరగతి గదిలో పలు సూచనలు ఇస్తూ పదవ తరగతి పరీక్షలు ముగియగానే ఖాళీగా కూర్చోవద్దని ఐటీడీఏ పీవో మీయొక్క భవిష్యత్తును బాగుపరచుకోవడానికి కెరీర్ గైడెన్స్ కార్యక్రమం రూపొందించి ప్రతి పాఠశాలకు అమలు చేసినందున తప్పనిసరిగా మీ జీవితంలో ఏ విధంగా స్థిరపడాలని అనుకుంటున్నారో దానికి సంబంధించిన సబ్జెక్టులపై దృష్టి సారించి అనుకున్నది సాధించాలని విద్యార్థులకు తెలిపారు ప్రభుత్వం గిరిజన విద్య కొరకు అనేక రకాల సౌకర్యాలు కల్పించిందని విద్యార్థినిలు తప్పనిసరిగా బాగా చదువుకొని వృద్ధిలోకి రావాలని అన్నారు అనంతరం ప్రతి తరగతిలో నలుగురు చొప్పున విద్యార్థినిలకు ఉపాధ్యాయ పాత్ర పోషించి విద్యకు సంబంధించిన సలహాలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్ కుమార్ ఏవో సున్నం రాంబాబు, తాసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ సెక్రెటరీ స్రవంతి జిపిఓ వెంకన్న సర్పంచ్ శ్యామల రవి వర్మ ఆర్ ఐ వెంకటేశ్వర్లు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పనికి తగిన వేతనం అందించాలి

సారపాక, ప్రభాతవార్త:

ఐటీసీ కాంట్రాక్ట్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందించాలని ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి ఐటీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.కాంట్రాక్టు కార్మికుల 10 వ రోజు రిలే నిరాహార దీక్షా శిభిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. పనికి తగిన వేతనం ఇవ్వాలని, కంపెనీ ఐడి కార్డులు ఇవ్వాలని, వారి న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం పరిష్కరించాలని ఐటీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ అండగా



ఉంటుందని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు కాంగ్రెస్ పార్టీ నాయకులు భర్మావత్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగుల రాకేష్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కె.వి.రమణ

**బూర్గంపహాడ్,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని శనివారం జిల్లా కేంద్రంలో బూర్గంపహాడ్ మండల బిఆర్ఎస్ నాయకులు కె.వి రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు అంశాలపై చర్చించారు. డిసెంబర్ నెలలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి చర్చించి గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదుకు వచ్చే ఎన్నికల్లో రాకేష్ రెడ్డి గెలుపుకు పూర్తిస్థాయిలో పనిచేసి గెలుపుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆయనతోపాటు గాడిద దామోదర్, చీకటి ప్రసాద్, సిద్దిల రవికుమార్, కాకి ప్రసాద్ లు ఉన్నారు.



## జిల్లాకు మినీ కలెక్టరేట్ భద్రాచలం ఐటీడీఏ

- సంక్షేమ పథకాలతో గిరిజనాభివృద్ధికి బాటలు వేస్తున్నాం

- గ్రూప్ శిక్షణ డిప్యూటీ కలెక్టర్లతో భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్



**భద్రాచలం, ప్రభాతవార్త:** జిల్లాకు పరిపాలన కేంద్రమైన కలెక్టరేట్‌తో పాటు గిరిజనుల సంక్షేమానికి సంబంధించి స్వయంప్రతిపత్తితో నిర్ణయాలు తీసుకొని వారి జీవనాభివృద్ధికి భద్రాచలం ఐటీడీఏ కృషి చేస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాల్ అన్నారు. శనివారం జిల్లాలో శిక్షణకు వచ్చిన గ్రూప్1 శిక్షణ డిప్యూటీ కలెక్టర్లతో కలిసి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవో రాల్ మాట్లాడుతూ గ్రూప్1 హోదాలో ఉద్యోగం చేసే మీరు నిరుపేదలు, గిరిజనులకు సంబంధించి అనేక నిర్ణయాలు తీసుకొని అమలు చేసే అవకాశం మీ చేతుల్లోనే ఉంటుందని, ప్రభుత్వం తీసుకునే అనేక నిర్ణయాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రభుత్వంకు పేరు తెచ్చే గురుతర బాధ్యత మీపై ఉందన్నారు. భద్రాచలం ఐటీడీఏ ద్వారా గిరిజన సంక్షేమానికి చేస్తున్న కృషిని, తాను పీవోగా చేరినప్పటి నుంచి తీసుకున్న నిర్ణయాలు, విద్య, వైద్య రంగాల్లో సాధించిన అభివృద్ధిని వారికి వివరించారు. అనంతరం గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఐటీడీఏ పీవో, భద్రాచలం ప్రథమశ్రేణి న్యాయాధికారి శివ నాయక్ తో కలిసి డిప్యూటీ కలెక్టర్ల బృందం మరియు ఐటీడీఏ అధికారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని వారికి నచ్చిన వివిధ రకాల కళా ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ బృందానికి నాయకత్వం వహిస్తున్న గ్రూప్1 అధికారులు రాజ్నాథ్, లక్ష్మీ ౖ దీపికలు మాట్లాడుతూ డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపికైన మేము శిక్షణ నిమిత్తం భద్రాచలం వచ్చి ఐటీడీఏ ద్వారా ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలు, గిరిజన మహిళలకు, ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళలకు, ఆర్గానిక్ పంటలు పండించే గిరిజన రైతులకు ఆర్థికంగా తోడ్పాటు అందిస్తున్న ఐటీడీఏ పీవో, యూనిటీ అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి అశోక్, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, వీడియో హరికృష్ణ, డీఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.




## అందరి ఆరోగ్యం కోసం ప్రపంచ పర్యావరణ సంస్థ కృషి అభినందనీయం

- భద్రాచలం మండల విద్యాశాఖ అధికారిణి రమ

**భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:** అందరి ఆరోగ్యం కోసం ప్రపంచ




పర్యావరణ సంస్థ కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భద్రాచలం ఎంఈఓ టి.రమ అన్నారు. ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో శనివారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల ఆరోగ్యం, సామాజిక బాధ్యత అన్న అంశం అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఎంఈవో రమ మాట్లాడుతూ భారతదేశంలో ఆడబిడ్డల నెలసరి కార్యక్రమం గురించి సరైన అవగాహన లేకపోవడం మూలంగా భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం ప్రతి పాఠశాలలో, ప్రతి కళాశాలలో యుక్త వయస్సులో అడుగుపెట్టిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెలసరికి అవసరమైన శానిటేషన్ ప్యాడ్స్‌ను ఉచితంగా ఇవ్వాలని సుప్రీంకోర్టు చెప్పిన కూడా ఈరోజు వరకు అమలుకు నోచుకోకపోవడం విచారకరమన్నారు. ఆడబిడ్డలకు అనేక రకాల అపోహాలు మూలంగా అనేక రకాల మానసిక శారీరక సమస్యలు కొని తెచ్చుకుంటున్నారని ఈ కీలక సమయంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ కార్యవర్గం ఆధ్వర్యంలో తమ పాఠశాలలో సార్వి సంస్థ నిర్వాహకురాలు స్రవంతి సహకారంతో జిల్లాలోని పలు పాఠశాల్లో వేల మంది ఆడబిడ్డలకు ఉచితంగా సానిటేషన్ ప్యాడ్స్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, జాతీయ కార్యదర్శి సాగర్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి క్రాంతి నాయుడు, సహాయ కార్యదర్శి ఉపేందర్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగల భూపేష్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు శ్యామ్ నాయుడు, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ శివ యాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్స్ భరత్, వంశీ పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసార్చన

- అధిక సంఖ్యలో రామయ్యను దర్శించుకున్న భక్తులు

- నిత్యకల్యాణంలో పాల్గొన్న 88 జంటలు

**భద్రాచలం,ప్రభాతవార్త:** భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి



ఆలయంలో శనివారం స్వామి వారికి ఆర్జిత సేవలో భాగంగా స్వర్ణ తులసార్చన నిర్వహించారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. విశ్వక్సేనార్చన, పుణ్యాహవచనం, కంకణదారణ, యజ్ఞోపవీతదారణ, జీలకరబెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను వైదిక బృందం నిర్వహించారు. కల్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి మూలవరుల దర్శన భాగ్యం కల్పించారు. కల్యాణంలో 88 జంటలు పాల్గొన్నాయి. అదేవిధంగా స్వామివారిని వరుస సెలవుదినాలు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. గత రెండు రోజులుగా రామాలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

# అవినీతి ఆరోపణల మధ్య రెవెన్యూ అధికారికి బదిలీ వేటు!

- ఫిర్యాదుల వెల్లువకు తలొగ్గిన యంత్రాంగం.. అధికారిపై చర్యలు
- ఇల్లందులో చర్చనీయాంశమైన రెవెన్యూ వ్యవహారం
- మధ్యవర్తుల ప్రభావంపై ప్రశ్నలు.. ప్రజల్లో ఆగ్రహం
- భూ, ధృవీకరణ సేవల్లో లోపాలపై ఆరోపణలు వెల్లువ
- ఇంటెలిజెన్స్ దర్యాప్తుతో వేగం అందుకున్న వ్యవహారం
- బదిలీతో ఊపిరి పీల్చుకున్న స్థానిక ప్రజలు
- పూర్తిస్థాయి విచారణకు డిమాండ్.. మరింత చర్యలపై ఎదురుచూపు

**ఇల్లందు ప్రభాతవార్త :** ఇల్లందు సబ్‌డివిజన్ పరిధిలో పనిచేస్తున్న ఓ రెవెన్యూ అధికారిపై వచ్చిన అనేక ఫిర్యాదుల నేపథ్యంలో ఉన్నతాధికారులు శనివారం చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ప్రజల నుంచి అందిన పిర్యాదులు, వివిధ వర్గాల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తరువాత బదిలీ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విధుల్లో నిర్లక్ష్యం ఆరోపణలు.

స్థానిక ప్రజల ప్రకారం, సంబంధిత అధికారి కార్యాలయానికి సమయపాలన పాటించకపోవడం, సేవల కోసం వచ్చిన వారిని ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితులు ఏర్పడినట్లు ఆరోపణలు వినిపించాయి. ప్రజా సేవలకు సంబంధించి వ్యవహార శైలి పై అసంతృప్తి వ్యక్తమైంది.

### - మధ్యవర్తుల వ్యవహారం చర్చనీయాంశం

అధికారితో అనుబంధం ఉన్నట్లు భావిస్తున్న కొందరు మధ్యవర్తులు (దళారులు) ప్రజల సమస్యల పరిష్కారంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆరోపణలు వెలువడ్డాయి. ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

### - భూ, ధృవీకరణ సేవల్లో అవకతవకల ఆరోపణలు

భూమి సంబంధిత సమస్యలు, ధృవీకరణ పత్రాల జారీ వంటి అంశాల్లో అనియంత్రిత వ్యవహారాలు జరిగాయని కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలపై అధికారికంగా దర్యాప్తు అవసరమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### - పత్రికా కథనాలతో దర్యాప్తు వేగం

ఇటీవల ప్రచురితమైన వార్తా జాతీయ దిన పత్రిక కథనాల ఆధారంగా ఇంటెలిజెన్స్ విభాగం దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ఈ నివేదికలు ఉన్నతాధికారులకు సమర్పించబడినట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి.

### - బదిలీపై ప్రజల్లో సంతృప్తి

సంబంధిత అధికారిని బదిలీ చేయడంతో స్థానిక ప్రజలు కొంత ఉపశమనం వ్యక్తం చేస్తున్నారు. అయితే పూర్తి స్థాయి విచారణ జరిపి స్పష్టమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

### - గత నియామకాలపై కూడా పరిశీలన?

ఈ అధికారిపై గతంలో పనిచేసిన ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఆరోపణలు ఉన్నాయా అన్న దానిపై కూడా విచారణ జరిగిందన్న సమాచారం వినిపిస్తోంది. దీనిపై అధికారిక ధృవీకరణ కోసం ఎదురుచూస్తున్నారు.

### - మధ్యవర్తుల భవిష్యత్ అనిశ్చితి

అధికారితో సన్నిహితంగా ఉన్నట్లు భావించిన కొందరు వ్యక్తులు ప్రస్తుతం ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని స్థానికంగా చర్చ జరుగుతోంది. అధికార మార్పుతో వారి ప్రభావం తగ్గిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇల్లందులో రెవెన్యూ వ్యవహారాలపై వచ్చిన ఫిర్యాదులు, వాటిపై ఉన్నతాధికారుల స్పందన, వార్తా పత్రికలు వచ్చిన వరుస కథనాలు, దర్యాప్తు ప్రక్రియ యఅన్నీ కలిసి పరిపాలనా వ్యవస్థలో బాధ్యతాయుత చర్యలకు దారితీసినట్లు కనిపిస్తోంది. అయితే పూర్తి నిజానిజాలు వెలుగులోకి రావాలంటే అధికారిక విచారణ నివేదిక కోసం వేచి చూడాల్సి ఉంది.

## ముత్యాలంపాడులో ఘనంగా జల్ మహోత్సవ్

**ములకలపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామ పంచాయతీలో శనివారం జల్ జీవన్ మిషన్ ఆధ్వర్యంలో "జల్ మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. "హర్ ఘర్ జల్" లక్ష్యంతో ప్రతి ఇంటికీ సురక్షితమైన త్రాగునీటిని అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు, అధికారులు కలిసి ర్యాలీలో పాల్గొని నీటి ప్రాముఖ్యతను చాటి చెప్పారు. "నీటిని పొదుపు చేద్దాం - జీవాన్ని కాపాడదాం", "సే నో టు ఆర్.ఓ వాటర్", "మిషన్ భగీరథ నీరే ముద్దు" వంటి నినాదాలతో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. హర్ ఘర్ జల్ పథకం అమలు భాగంగా అధికారులు ఇంటింటికి తిరిగి నల్ల కనెక్షన్లు ఏర్పాటు చేయడంతో పాటు భగీరథ నీటి



వినియోగం, దాని ప్రయోజనాలపై గ్రామస్తులకు వివరించారు. అనంతరం నిర్వహించిన సభలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సలీం, ఏఈ వరప్రసాద్, సర్పంచ్ కల్లూరి కిషోర్, పంచాయతీ కార్యదర్శి బి. నాగమణి, వర్క్ ఇన్స్పెక్టర్ సుబ్రమణ్యం, పంప్ మెకానిక్ కె. వెంకటేశ్వర్లు, నీటి నాణ్యత విభాగం డి. బాబురావు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన 85 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**ఇల్లందు, (టేకులపల్లి) ఏప్రిల్ 4, ప్రభాతవార్త:** మండలం బోడు గ్రామంలో ఓ ఇంట్లో అక్రమంగా నిల్వ చేసిన 85 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శనివారం మెరుపు దాడి చేసి పట్టుకున్నట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. సివిల్ సప్లై అధికారులు తెలిపిన వివరాల ప్రకారం బోడు గ్రామంలోని సోదాల్లో భాగంగా గ్రామానికి చెందిన ఇరప సమ్మయ్య నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 85 క్వింటాల రేషన్ బియ్యాన్ని అధికారులు గుర్తించి, వెంటనే వాటిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఈ బియ్యం నిల్వలు గౌతమ్ అనే వ్యక్తికి చెందినవిగా నిర్ధారణ కావడంతో, అధికారులు ఆయనపై 6ఎ కేసు నమోదు చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పేదల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా



అధికారులు హెచ్చరించారు. పట్టుబడిన బియ్యాన్ని సంబంధిత శాఖకు అప్పగించి, తదుపరి విచారణను వేగవంతం చేశారు. ఈ తనిఖీల్లో ఇల్లందు, కొత్తగూడెం, అశ్వరావుపేట డిప్యూటీ తాసిల్దార్లు శివకుమార్, ప్రభాకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎల్ సీజన్ 6 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :** గుండాల ప్రైమరీ లీగ్ ( జిపిఎల్) సీజన్ 6 గుండాల, ఆళ్లపల్లి మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను మండల కేంద్రంలో శనివారం గుండాల సీఐ తిరుపతి, ఎస్సై సైదా రాహుఫ్, ప్రముఖ వ్యాపారస్తులు మానాల వెంకటేశ్వర్లు, మానాల ప్రభాకర్, తిరుకోల్లూరి వెంకటేశ్వర్లు, గుండాల ఉపసర్పంచ్ తాటి పాపారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని, స్నేహపూర్వక వాతావరణం లో క్రికెట్ పోటీలను



నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గడ్డం వీరన్న, పెండకట్ల మహేందర్, క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు తెల్లం కిరణ్, కోరం వెంకటేష్, చీమల సాగర్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు ఐదుగురు నాయబ్ తాసిల్దార్లు కేటాయింపు

**కొత్తగూడెం, మార్చి 4 ప్రభాతవార్త:** వివిధ జిల్లాల్లో పనిచేస్తున్న నాయక్ తహసిల్దార్లను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మల్టీ జోన్ 1, 2 లో అర్హులైన నాయక్ తాసిల్దారులతో ఖాళీగా ఉన్న తహసిల్దార్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లాలో పనిచేస్తున్న సూర్యనారాయణ, గండి సూర్య ప్రకాష్, భద్రాద్రి జిల్లాకు చెందిన కిషోర్, వరంగల్ జిల్లాకు చెందిన గంకిడి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన వీరభద్ర నాయక్ లను భద్రాద్రి జిల్లాకు కేటాయించారు. వీరిలో నలుగురు అధికారులు శనివారం కలెక్టరేట్లో రిపోర్ట్ చేయగా వీరభద్ర నాయక్ ఇంకా రిపోర్టు చేయలేదు.

## ప్రాజెక్టు ఆవరణలో జామయిల్ మొక్కల నరికివేత కలకలం

**ములకలపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండలం, ముకమామిడి పంచాయతీ పరిధిలోని ముకమామిడి ప్రాజెక్టు ఆవరణలో చెట్ల నరికివేత ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. ప్రాజెక్టు పరిధిలో సుమారు 10 సంవత్సరాల వయస్సు గల జామయిల్ మొక్కలను కొందరు వ్యక్తులు నరికివేసినట్లు విశ్వసనీయ సమాచారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై ఇరిగేషన్ శాఖ ఏఈ ఘఫుర్ ని వివరణ కోరగా, విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ముకమామిడి గ్రామానికి చెందిన రాయల సాంబశివరావు ఈ మొక్కలను నరికినట్లు తెలిసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై సోమవారం సంబంధిత వ్యక్తులపై అధికారిక ఫిర్యాదు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు పునః పరిశీలించాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్...
- పేద విద్యార్థుల చదువులకు తీవ్ర నష్టం..
- ప్రభుత్వ హామీలతో కళాశాల విద్యార్థులను చేర్చుకున్నారు

**గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలన్న తీర్పు సరైనది కాదని హైకోర్టు తీర్పును పునః పరిశీలించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ కోరారు. శనివారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేట్ యాజమాన్యాలకు బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైంది కాదని అన్నారు. ఇది అణగారిన వర్గాల నుండి ఇప్పుడు ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందేవారు పేద విద్యార్థుల్లో వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థుల ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారిని తీర్పు వలన మరింత వేధింపులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేట్ యాజమాన్యాలు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థులు సర్టిఫికెట్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును పునసమీక్ష చేసి ప్రభుత్వానికి తక్షణమే పెండింగ్ ఫీజు బకాయిలు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

# పాఠశాల ప్రాంగణంలో డ్వాక్రా భవనం నిర్మాణంపై వివాదం

**- గ్రామ సభ లేకుండానే తీర్మానం చేశారన్న ఆరోపణలు**

**- విద్యార్థుల ఆటస్థలం కుదింపుపై తల్లిదండ్రులఆందోళన**

**- అనుమతులు లేకుండా నిర్మాణం**

**-ప్రధానోపాధ్యాయుడి స్పష్టం**

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 04(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచ మండలం పాత సూరారం గ్రామంలో పాఠశాల ప్రాంగణంలో డ్వాక్రా భవనం నిర్మాణం చేపట్టడంపై తీవ్ర వివాదం నెలకొంది.ఈ నిర్మాణం చట్టవిరుద్ధమని ఆరోపిస్తూ గ్రామస్థులు సంబంధిత అధికారులకు వరుసగా ఫిర్యాదులు సమర్పిస్తున్నారు.

గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, గ్రామ పంచాయతీ కార్యదర్శి కొత్తగా ఎన్నికైన సర్పంచ్,వార్డు సభ్యులను తప్పుదారి పట్టించి సరైన గ్రామ సభ నిర్వహించకుండా నిర్మాణానికి తీర్మానం ఆమోదింపజేశారని పేర్కొన్నారు.ఇది తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం-2018 నిబంధనలకు విరుద్ధమని వారు అంటున్నారు.అదేవిధంగా, పాఠశాల ప్రాంగణంలో నిర్మాణం చేపట్టడం రైట్ టు ఎడ్యుకేషన్ చట్టం-2009కు వ్యతిరేకమని ఫిర్యాదులో పేర్కొన్నారు.విద్యార్థులకు అవసరమైన సురక్షిత,ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించేలా ఈ నిర్మాణం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ భవనం నిర్మాణం వల్ల పాఠశాల ఆట స్థలం తగ్గిపోవడం,బోధనలో అంతరాయం కలగడం,విద్యార్థుల భద్రతకు ముప్పు ఏర్పడటం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో డ్వాక్రా భవనానికి ప్రత్యామ్నాయ స్థలం ఉన్నప్పటికీ,స్కూల్ ప్రాంగణాన్నే ఎంపిక చేయడం అనుమానాస్పదమని వారు ఆరోపిస్తున్నారు.ఈ అంశంపై జిల్లా పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారి,జిల్లా విద్యాధికారులకు ఫిర్యాదులు అందజేసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేకపోవడం గ్రామస్థుల్లో అసంతృప్తి కలిగిస్తోంది.



**- ప్రధానోపాధ్యాయు డి వివరణ:**

సూరారం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరన్న మాట్లాడుతూ, "ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండా పాఠశాల ప్రాంగణంలో నిర్మాణం చేయరాదని స్పష్టం చేశాను.అనుమతులు వచ్చిన తర్వాతే పనులు ప్రారంభించాలని సూచించాను. పిల్లల చదువుపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ఇతర ప్రభుత్వ భూమిలో భవనం నిర్మించాలని కోరాను" అని తెలిపారు.

**- పంచాయతీ సెక్రటరీ వివరణ:**

పంచాయతీ కార్యదర్శి మంగమ్మ వివరణలో, "డ్వాక్రా గ్రూప్ భవనం కోసం గ్రామపంచాయతీలో రెండుసార్లు తీర్మానం జరిగింది. రెండోసారి తీర్మానంలో స్కూల్ ప్రాంగణంలో నిర్మాణం చేయాలని నిర్ణయించారు. మొత్తం భూమిలో చిన్న భాగంలో మాత్రమే నిర్మాణం చేపడుతున్నాము.ఎంపీడీవో సూచనల మేరకు పనులు ప్రారంభించాము" అని పేర్కొన్నారు.

**- గ్రామస్థుల డిమాండ్లు:**

గ్రామ ప్రజలు ఈ నిర్మాణంపై తక్షణమే సమగ్ర విచారణ జరిపి,చట్టబద్ధతను పరిశీలించాలని,పాఠశాల ప్రాంగణంలో నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.విద్యార్థుల హక్కులు,ప్రజా ఆస్తి పరిరక్షణ కోసం అధికారులు వెంటనే స్పందించాలని కోరుతున్నారు.






# నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్న తాడికొండ వీరభద్ర ప్రతాప్

పాల్వంచ టౌన్,ఏప్రిల్ 4,(ప్రభాతవార్త):



నిరుపేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం ఆర్థిక సహాయం అందిస్తూ ప్రశంసలు అందుకుంటున్నారు హైదరాబాద్‌కు చెందిన తాడికొండ వీరభద్ర ప్రతాప్. ఆయన తన తండ్రి విశ్వేశ్వర భైరవ ప్రసాద్ స్మారకార్థం గత పది సంవత్సరాలుగా పేద విద్యార్థులకు విద్యాభ్యాసానికి చేయూతనిస్తున్నారు.ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో ఉన్న జైడస్ కాడిల్లా ఫార్మాస్యూటికల్ కంపెనీలో వైస్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తున్న వీరభద్ర ప్రతాప్, తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని బొల్లోరిగూడెంలో నివసిస్తూ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆనాబత్తుల రక్షితకు,ఆమె తండ్రి ఆనాబత్తుల సురేందర్‌కు రూ.15,000 నగదు ఆర్థిక సహాయాన్ని శనివారం అందజేశారు.ఈ సహాయాన్ని బొల్లోరిగూడెం శ్రీలలిత కామేశ్వర స్వామి (శివాలయం) ఆలయ ధర్మకర్త శివలెంక అశ్వని కుమార్ చేతుల మీదుగా ఆలయంలో అందించారు.ఈ సందర్భంగా అశ్వని కుమార్ మాట్లాడుతూ,ప్రముఖ ఔషధ కంపెనీలో ఉన్నత పదవిలో ఉన్నప్పటికీ తండ్రి స్మారకార్థం నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు దేవినేని రోజా రమణి,ఆలయ కమిటీ సభ్యులు శనగ రామచందర్ రావు,సమ్మిడి జనార్ధన్ రెడ్డి, సంగ్లోత్ రంజిత్,జర్పుల లింగ్యానాయక్,ఆరెం ప్రశాంత్, పోసారపు శ్రీను,పోసారపు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వసతి గృహంలో గ్రూపిజం...

**- తొమ్మిదో తరగతి విద్యార్థి పై ర్యాగింగ్, దాడి**

**- తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థికి సెక్యూరిటీ సిబ్బంది చికిత్స...**

**- అందుబాటులో లేని వార్డెన్, ప్రిన్సిపాల్, టీచర్లు...**

**- గతంలో ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం...**

**- మితిమీరుతున్న విద్యార్థుల ఆగడాలు...**

**- పోలీస్ స్టేషన్ లో తల్లిదండ్రుల ఫిర్యాదు...**



పాల్వంచ టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

వసతి గృహాల్లో తోటి విద్యార్థులకు రక్షణ కరువైంది... తమతో పాటు కలిసి చదువుకునే విద్యార్థులపై సీనియర్లు, అదే తరగతి విద్యార్థులు తమ ప్రతాపం చూపిస్తున్నారు. తాము చెప్పినట్లు వినకపోతే గ్రూపులుగా మారి ఒకరిగా చేసి చితకబాదుతున్నారు. హాస్టల్లో ర్యాగింగ్ జరుగుతుంది.. తోటి విద్యార్థులే దాడులకు పాల్పడుతున్నారని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గతంలో హాస్టల్ అధికారులకు చెప్పిన కానీ వారు పెడచెవిన పెట్టారు. వెరసి ఇప్పుడు విద్యార్థుల పాలిట శాపంగా మారింది. బాధ్యత విద్యార్థి చెప్పే కథనానికి హాస్టల్ అధికారులు చెప్పే వివరణ లేకుండా ఉంది. విద్యార్థులందరూ తనను డార్మెటరీల్లో తీసుకెళ్లి చితక బాదారని చెప్తుంటే... అధికారులు మాత్రం కేవలం ఒకే ఒక విద్యార్థి కొట్టాడని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఇది ఇలానే కొనసాగితే తమ పిల్లల భవిష్యత్తు ఏంటని... ఈ సంఘటనలతో మరింత కోపం పెంచుకుని తమ పిల్లల ప్రాణాలు తీయడానికి కూడా సదరు విద్యార్థులు వెనకాడబోరని తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు.

**- తొమ్మిదో తరగతి విద్యార్థి పై ర్యాగింగ్, దాడి...**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మైనార్టీ గురుకుల పాఠశాలలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కొత్తగూడెంలోని రామవరం ప్రాంతానికి చెందిన బోట్ల రంజిత్ సంధ్య కుమారుడు జశ్వంత్ పై ర్యాగింగ్ పై పాల్పడిన సహచర విద్యార్థులు బట్టలు ఉతికించడం, వాటిని ఎండ వేయమని చెప్పటం, వారు తిన్న ప్లేట్లు కడిగించడం... ఈ విద్యార్థికి ఇచ్చిన బిస్కెట్లు, మటన్, చికెన్ ప్లేట్లలో నుంచి లాక్కోవడం లాంటి చర్యలతో ఈ విద్యార్థిని తీవ్రంగా ఇబ్బంది పెట్టి కొట్టడం.. రాడ్లతో తలపై కొట్టడంతో... తల పగిలి నాలుగు కుట్లు కూడా పడటం జరిగింది. ఇలాంటి ఘటనలు గతంలోనూ ఇదే విద్యార్థిపై పలుమార్లు దాడికి పాల్పడినట్లు జస్వంత్ తెలియజేస్తున్నాడు. చేతి నరాలు నలగడంతో చేతికి కట్లు కూడా వేయడం జరిగింది. ఇదే విషయంపై ప్రిన్సిపాల్ ను వివరణ కోరేందుకు ప్రయత్నించక అందుబాటులో లేరు.

గత నాలుగు నెలల క్రితం ఇదే తరహా ఘటనపై వ్రాత పూర్వకంగావిద్యార్థిపై దాడులపై తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు నేతలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై పోలీస్ స్టేషన్లో విద్యార్థి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు.




**- అధికారుల పొంతన లేని సమాధానాలు...**



దాడి విషయం వాస్తవమే... హాస్టల్లో ప్రతిరోజు సాయంత్రం 6 నుండి 6:30 గంటల వరకు గేమ్స్ టైం ఉంటుంది అందరూ కింద ఆడుతుంటే జస్వంత్, మహేందర్లు మొదటి అంతస్తులో ఉన్న డార్మెటరీలో ఆడుకుంటూ.. వారిద్దరి మధ్య ఏం జరిగిందో తెలియదు.. కానీ తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగింది. ఏమో తెలియదు గానీ మహేందర్ కోపోద్రిక్తుడై పక్కనే ఉన్న కర్రతో జస్వంత్ను చితకబాదాడు. సదరు విద్యార్థి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తీసుకెళ్లాము. ఇద్దరి తల్లిదండ్రులను పిలిపించి మాట్లాడాము. గాయపడిన విద్యార్థి నీ చికిత్స చేయించాము భారత విద్యార్థి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## ఆరోగ్యం పట్ల అవగాహనతో ఉందాం

**- గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మారుద్దాం**

**- డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు**

**బోనకల్, ప్రభాతవార్త :** గ్రామాలన్నీ సంపూర్ణ ఆరోగ్య గ్రామాలుగా



ఉండాలని కాంక్షి స్తూ.. ప్రతి ఒక్కరు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని శ్రీరక్ష హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఆయన చేస్తున్న శ్రీరక్ష ఆరోగ్య యాత్రలో భాగంగా శనివారం మండలంలోని ఆళ్లపాడు గ్రామంలో ప్లకార్డుల ప్రదర్శనతో ఆరోగ్య యాత్ర చేశారు. బీపీ, షుగర్, గ్యాస్ట్రో, లివర్,క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య శిబిరానికి వచ్చిన రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ప్రతి మూడు నెలల నుంచి ఆరు నెలల మధ్యకాలంలో వైద్య పరీక్షలు



చేయించుకుని, వైద్యుల సలహాలతో సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు.గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా మార్చి పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకుందామన్నారు.. ప్లాస్టిక్ వాడకం, దాని దుష్పరిమాణామాలను వివరించారు. పర్యావరణానికి, రైతుల ఆరోగ్యానికి ముప్పుగా మారిన పరాక్వాట్ గడ్డి మందును నిషేధించడానికి ప్రభుత్వం ముందడుగు వేయడం, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఈ గడ్డి మందు నిషేధంపై పార్లమెంట్ లో గళమెత్తడం అభినందనీయమన్నారు.ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పిస్తూ యాత్ర చేస్తున్న డాక్టర్ జీవీ ని గ్రామ సర్పంచ్, పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతాపూర్వకంగా సన్మానించారు.ఆరోగ్య యాత్రకు సహకరించిన సర్పంచ్ తెల్లబోయిన నాగేశ్వరరావు, పాలకవర్గ సభ్యులకు, గ్రామ పెద్దలకు డాక్టర్ జీ వి శాలువాలు కప్పి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బండి సైదమ్మ, మాజీ సర్పంచ్ మర్రి తిరుపతిరావు, పారా కోటేశ్వరరావు, బండి పుల్లయ్య, గద్దల వెంకటేశ్వర్లు,శ్రీ రక్షా వైద్య సిబ్బంది అరుణ్ కుమార్, శ్రీకాంత్, కమలాకర్, కృపా,కిరణ్, గజ్జల శ్రీనివాస్ మణికాంత్, యశ్వంత్, నాగేశ్వరరావు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.




## రుణాల కొరకు దరఖాస్తు గడువు పెంపు

**బూర్గంపహాడ్ ,ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన అభ్యర్థులకు రుణాల మంజూరు కొరకు దరఖాస్తు గడువు ఈనెల 8వ తేదీ వరకు పొడిగించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025 26వ సంవత్సరానికి బ్యాంకు అనుసంధానంతో కలిపి ఈవి ద్విచక్ర వాహనాలు, ద్విచక్ర గూడ్స్ ప్యాసింజర్ వాహనాలు, పశుసంవర్ధక రంగాలలో పాడి పశువులు, సోలార్ పంప్ సెట్ వంటి పథకాలకు అవకాశం కల్పించినట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు టి జి ఓ బి ఎం ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. దరఖాస్తు ను డౌన్లోడ్ చేసుకొని హార్డ్ కాపీని సంబంధిత పత్రాల ను జతపరిచి గ్రామీణ ప్రాంతాల వారు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఇవ్వాలని పేర్కొన్నారు.

## ఈత చెట్లు దహనం..

**- గీత కార్మికుని ఆదుకున్న దాతలు**

**- రూ.12 వేల ఆర్థిక సాయం**

**- నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**ముదిగొండ ప్రభాతవార్త, ఏప్రిల్ 4:** న్యూ లక్ష్మీ పురం గ్రామంలో గుర్తుతెలియని దుండగులు ఈత చెట్లను తగలబెట్టిన ఘటనలో నష్టపోయిన గీత కార్మికుడు అల్లాడి ప్రసాద్ గౌడ్‌కు గ్రామ పెద్దలు అండగా నిలిచారు. సర్పంచ్ సలీమా ఖాసీం బాబు, గడ్డం కుమారస్వామి గౌడ్ బాధితుడిని పరామర్శించి రూ.12,000 ఆర్థిక సాయం అందజేశారు.హనుమంతుడి బండ సమీపంలో ఉన్న ఎనిమిది ఈత చెట్లు దహనం కావడంతో బాధిత



కుటుంబం జీవనోపాధి కోల్పోయింది. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ కార్మికుడి జీవనోపాధిపై దాడి చేయడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేసి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సహాయం అందించిన గ్రామ పెద్దలకు బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గుండాల దాడికి తీవ్రంగా మండిపడ్డ మానే రామకృష్ణ

**భద్రాచలం టౌన్ ప్రభాతవార్త:**



దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందనిగజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని మానే రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వంలోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు. ఈ తరహా దాడులు, విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని మానే రామకృష్ణ ఆరోపించారు.

## మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడికి ఖండన..

**కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

మాజీ సీఎం కేసీఆర్ గారి గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మీ మ్మ ఖండించారు. సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తొలి తెలంగాణ ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ అని, అలాంటి గొప్ప నాయకుడి క్యాంపు కార్యాలయంపై దాడులు చేయడం హేయమైన చర్య అని తెలిపారు. కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడటమే కాకుండా, సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి రాక్షసానందాన్ని పొందారని చెప్పారు. ఇంత జరుగుతుంటే పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అమలు అవుతుంది ప్రజా పాలన కాదని,



కాంగ్రెస్ గూండాల పాలన నడుస్తుందని ఫైరయ్యారు. గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ పై దాడి చేసిన గూండాలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చింతలపూడి జగన్, చల్డి రవి, కార్తీక్, కిషోర్, రాజు, సాజిత్, ఆసిఫ్ జానీ, పులి వెంకటేష్, ప్రదీప్, ఇర్ఫాన్, గాజుల కృష్ణ, వెంకటేష్, అమన్, మద్దెల సుధీర్, పూర్ణచందర్, జనిత్, హరి, షణ్ముఖ సాయితదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వాడల్లో రోడ్లు మరమ్మత్తులు తెలిపారు...

**రుద్రంపూర్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్, నాలేరియా,ఎర్రగడ్డ, గౌతమ్ పూర్, ధన్బాద్, త్రీ ఇంక్లైన్, రామవరం నాగయ్య గడ్డ, పంజాబ్ గడ్డ, నెహ్రూ బస్తి, అన్ని ఏరియాలో మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం రోడ్లన్నీ తవ్వి అస్తవ్యస్తంగా తయారై రోడ్లు అన్ని గుంతలు ఏర్పడి తరచు యాక్సిడెంట్స్ అవుతున్నాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజును కలిసి వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏరియా జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందించి రోడ్లు వేసే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.



## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు...

**- పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం**

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాయిలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గడ్డలిపెట్టని హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులూ డిమాండ్ చేసారు. ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యాజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిరక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూళ్లు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు. అణగారిన వర్గాలు నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బి.సి. ,మైనారిటీ విద్యార్థులలే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారిని ఈ తీర్పు వల్లన మరింత వేధింపులు గురి




అవుతారని ఏఐఎస్ఎఫ్ పేర్కొంది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యాజమాన్యాలు ఫీజులు బకాయిలు రావడం లేదని పేద విద్యార్థుల సర్టిఫికేట్స్ ఇవ్వకుండా వేధింపులు గురి చేస్తున్నారని, దీని వల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ ఉన్న ఫీజు రీయంబర్స్, స్కాలర్ షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని హైకోర్టు తీర్పును పునఃసమీక్ష చాలా చేయాలని, ప్రభుత్వానికి తక్షణమే ఫీజుల విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తోంది. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు సంజయ్, కీర్తన, సంజన, మానస, స్వప్న, స్పందన, కవిత, సోని, ఉదయ్, రాజేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నాకాబంది..

## - విస్తృతంగా వాహనాల తనిఖీలు

## - ఎస్పీ ఆదేశాలతో పోలీసులు హై అలెర్ట్

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



వాహనాలను తనిఖీ చేస్తున్న డీఎస్పీ ఆదినారాయణ, సీఐ కరుణాకర్

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం, గంజాయి గుట్టు చప్పుడు కాకుండా తరలి వెళ్లకుండా ఎక్కడికక్కడ కట్టడి చేసేందుకు జిల్లా పోలీస్



యంత్రాంగం వాహనాలు తనిఖీ నిర్వహించింది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు సిబ్బంది అందరూ కలిసి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డిఎస్పీ ఆదినారాయణ, వన్ టౌన్ సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు ఈ నాకాబంధిని నిర్వహించారు. ప్రతి వాహనాన్ని తలికి చేసి వాహనాలకు సంబంధించిన పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా అనుమానితులను స్థానికత గుర్తింపు కార్డులను పరిశీలించారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎక్కడికి వెళ్తున్నారు.. అంటూ పోలీసులు ప్రశ్నలు వేసి వివరాలు రాపడుతున్నారు.

# గ్యాస్ డెలివరీలో ఓటీపీతోనే మోసం...

## - గ్యాస్ డెలివరీ కాకుండా ఓటీపీ ఎవరికీ చెప్పొద్దూ..

## - సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ విలాస్ శ్రీనివాస్ పొద్దార్...

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి ఓటీపీ తెలుసుకొని వారికీ గ్యాస్ సిలిండర్లు వేయడం లేదని మా దృష్టికి వచ్చినదని, వినియోగదారులు ఈ విషయంలో జర జాగ్రత్తగా ఉండాలని, ఓటీపీ చెప్పి మోసపోవద్దని సింగరేణి సూపర్ బజార్ డివిజనల్ మేనేజర్ విలాస్ శ్రీనివాస్ పొద్దార్ ఒక ప్రకటనలో కోరారు. ఎవరికైనా గ్యాస్ సిలిండర్ ను వేయకుండానే ఓటీపీ అడిగితె చెప్పవద్దని, కేవలం సిలిండర్ మీకు అప్పచెప్పిన తరువాత మాత్రమే ఓటీపీ ని గ్యాస్ డెలివరీ బాయ్స్ కు తెలియజేయాలన్నారు. అదేవిదంగా ఎవరికీ కూడా ఖాళీ సిలిండర్ ను ఇవ్వవద్దని, లేకపోతె మీ పేరు మీద బుక్ అయినటువంటి గ్యాస్ సిలిండర్ ను ఇతరులకు బ్లాక్ మార్కెట్ లో అమ్ముకునే అవకాశము ఉందని, వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించి తగు జాగ్రత్త వహించ గలరని కోరారు. సిలిండర్ వేయకుండానే ఎవరికైనా మీరు ఓటీపీ చెప్పిన తరువాత మీకు సిలిండర్ రాకపోతే సూపర్ బజార్ యాజమాన్యం ఎటువంటి భాధ్యత వహించదని స్పష్టం చేసారు.

# క్రీడలతో దేహదారుఢ్యం, మానసికోల్లాసం కలుగుతుంది...

## - ప్రగతి మైదాన్ లో గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ-2026

## - క్రికెట్ పోటీలు ప్రారంభించిన ఎంపీ వద్దిరాజు

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**








ఆటలపోటీలలో పాల్గొనడం వల్ల దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని, మరింత ఆరోగ్యవంతులవుతారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. భద్రాది కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రగతి మైదానంలో శనివారం ఆయన గాయత్రి క్రికెట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2026 ప్రారంభించారు. ఈ పోటీలను ప్రారంభించేందుకు విచ్చేసిన సందర్భంగా స్థానిక యువకులు బాణసంచా పేల్చి, డప్పు వాయిద్యాలతో ఎంపీ రవిచంద్ర, ప్రముఖులకు ఘన స్వాగతం పలికారు. ఎంపీ రవిచంద్ర, బీఆర్ఎస్ నాయకులు దిండిగల రాజేందర్, వనమా రాఘవ, కాపు సీతామహాలక్ష్మి ్మ, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితర ప్రముఖులు అమరవీరుల స్థూపానికి పూలుజల్లి నివాళులర్పించారు. ఎంపీ రవిచంద్ర టాస్ వేసి బ్యాటింగ్ చేసి ఈ ఛాంపియన్స్ ట్రోఫీని ప్రారంభించారు. ఈ పోటీల నిర్వాహకులు బీ.శ్రీనివాస్, కన్నిలు ఎంపీ రవిచంద్రకు క్రికెట్ టీం సభ్యులను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ... అంతర్జాతీయ క్రికెట్ లో మన భారత జట్టు అత్యుత్తమ ప్రతిభా పాటవాలు కనబర్చుతున్నదని కొనియాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, ఈ రంగంలో కూడా గొప్పగా ఎదగడానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, రంగనాథ్, బాదావత్ శాంతి నాయక్, కార్పొరేటర్స్ మల్హోత్రా సాగర్, కాలేరు సింధూ తపస్వి, బొమ్మిడి రమాకాంత్, బాదావత్ శ్రీకాంత్, నవతన్, బొమ్మిడి శ్రీకాంత్, అనుదీప్ తదితర యువత పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి: ఉత్సవ కమిటీ

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 04(ప్రభాతవార్త):**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో నేడు నిర్వహించనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 119వ జయంతి ఉత్సవాలను అన్ని వర్గాల ప్రజలు ఘనంగా జరుపుకోవాలని ఉత్సవ కమిటీ పిలుపునిచ్చింది. శనివారం పాల్వంచ పత్రికా సమావేశంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు,43వ డివిజన్ కార్పొరేటర్ కాల్వ భాస్కరరావు మాట్లాడుతూ,పాల్వంచ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె షబీర్ పాషా,కొత్తగూడెం మేయర్ మూదు గణేష్, ఉప మేయర్ సరిపురపు లలిత కుమారి,కాంగ్రెస్ జిల్లా నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ కోడారు సుజాత, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు కొత్తపల్లి సోమయ్య, జాతీయ పురస్కార గ్రహీత దండోరా శీను,కాల్వ ప్రకాష్ రావు,కొమ్మవరపు ఆదాం,గోడ్ల మోహన్రావు, రాజేంద్రప్రసాద్,కాల్వ రామారావు,గుర్రం వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కార్మికుల సహజ మరణానికి కూడా 10 లక్షల ఉచిత బీమా

## - యాజమాన్యం చొరవతో యూనియన్ బ్యాంక్ నిర్ణయం

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

ఇప్పటివరకు సింగరేణిలో కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేస్తున్న యూనియన్ బ్యాంక్ సింగరేణి యాజమాన్యం చేసిన సూచనల మేరకు సహజ మరణం చెందిన కార్మికులకు కూడా ఉచిత బీమా సౌకర్యాన్ని కల్పించాలని నిర్ణయించింది. యూనియన్ బ్యాంకులో కార్పొరేట్ శాలరీ అకౌంటు కలిగి ఉన్న కార్మికులు లేదా అధికారులు ఎవరైనా సరే మృతి చెందినట్లయితే వారికి పది లక్షల రూపాయల ప్రమాద బీమా సౌకర్యాన్ని వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు సింగరేణి సంస్థకు బ్యాంకు యాజమాన్యం తెలియజేసింది. సింగరేణి సంస్థ ఛైర్మన్, ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఆదేశాల మేరకు డైరెక్టర్ పర్సనల్, ఫైనాన్సు గౌతమ్ పోట్రు ప్రత్యేక చొరవ ఫలితంగా యూనియన్ బ్యాంకు యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఇది అమలులోకి రానున్నట్లు బ్యాంకు యాజమాన్యం పేర్కొంది. 2024 లో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో సింగరేణి కార్మికులకు ఉచిత కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని యూనియన్ బ్యాంకు అమలు జరిపింది. ఈ ఒప్పందానికి కొనసాగింపుగా సహజ మరణానికి కూడా10 లక్షల రూపాయల ప్రమాద బీమాను వర్తింపజేస్తూ నిర్ణయించినట్లు యూనియన్ బ్యాంకు అధికారులు పేర్కొన్నారు. ఇతర ఇన్సూరెన్స్ కంపెనీలలో 10 లక్షల బీమా పాలసీ తీసుకోవాలంటే నెలకు కనీసం ఐదు వేలకు పైగా చెల్లించాల్సి ఉంటుందని, అయితే సింగరేణి యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక చొరవ వల్ల ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేకుండా యూనియన్ బ్యాంకు సహజ మరణానికి 10 లక్షల బీమా పథకాన్ని అమలు జరిపింది. దీనిపై సర్వత్ర హర్షం వ్యక్తం అవుతున్నది.

# పాత పాల్వంచలో పౌష్టికాహారం పంపిణీపై కార్పొరేటర్ పరిశీలన

**పాల్వంచ టౌన్,ఏప్రిల్ 04(ప్రభాతవార్త):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ చాకలి బజార్ అంగన్వాడీ సెంటర్,ప్రైమరీ స్కూల్లో శనివారం పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమాన్ని 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న రాగి జావా పంపిణీ విధానాన్ని ఆమె సమీక్షించారు. ప్రైమరీ పాఠశాలలో విద్యార్థులతో కార్పొరేటర్ ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యలు,అవసరాలు తెలుసుకున్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహణ పరిస్థితులను పరిశీలించి చిన్నారులకు చిక్కీస్,పౌష్టికాహారం బాలామృతం,కోడి గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సిబ్బంది,ఉపాధ్యాయులు కార్పొరేటర్ను శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ నాగేశ్వరరావు,అంగన్వాడీ సిబ్బంది రాజ్యలక్ష్మి ్మ, పద్మ, నాగమణి,మంజుల,వార్డు ఆఫీసర్ నరేష్, ఆర్పీలు యాట అరుణ,నిమ్మల నాగమణి,పుష్ప,నాయకులు బండారు తేజ, బూసి శ్రీను, బొందిలా బాలు తదితరులు పాల్గొన్నారు.



# ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు

**- విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేసిన బాధితురాలు పద్మ**

**ఖమ్మం ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



గత సంవత్సర కాలంగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అమ్మడి పూడి పద్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమ్మడి పూడి పద్మ మాట్లాడుతూ... తన తండ్రి అమ్మడి పూడి సత్యం కు మొదటి భార్య మంగమ్మకు ఐదుగురు సంతానమని , రెండో భార్య భాగ్యమ్మకు ఒక కుమారుడు జన్మించాడని, తన తండ్రి తో పాటు ఇద్దరు భార్యలు కూడా మృతి చెంది చాలా కాలం అవుతుందని తెలిపారు. ఇద్దరు భార్యలకు కలిగిన సంతానానికి ఉమ్మడిగా ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ కోసం కామేపల్లి మండలం తహసిల్దార్ కార్యాలయంలో గత సంవత్సరం క్రితం ఫ్యామిలీ నెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేయడం జరిగిందని తెలిపారు. సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ ను కలిస్తే ఆర్ ఐ ని కలవమని, ఆర్ ఐ ని కలిస్తే వీఆర్వో ను కలవమని ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు కుటుంబ సభ్యులు కలిసి సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసిన సకాలంలో సర్టిఫికెట్ ఇవ్వకుండా చెప్పులు అరిగేలా తిరిగిన సర్టిఫికెట్ ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ తీసుకొనే హక్కు తమకు ఉందని, కానీ కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలో అధికారుల తీరు అభ్యంతరకరంగా, అనాలోచిత చర్యగా ఉందని, జిల్లాలో బహుశా రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా కేవలం కామేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయంలోనే ఇటువంటి వింత ప్రవర్తన కలిగి ఉండటం విచారకరమని మండిపడ్డారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తక్షణమే తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటువంటి ఘటన మరెవరికి రాకూడదని వేడుకున్నారు. జిల్లా కలెక్టర్, ఆర్ డి ఓ ఇతర ఉన్నతాధికారులు జోక్యం చేసుకోని తమకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అనాధ శవానికి అన్నం అంత్యక్రియలు

**ఖమ్మం అర్బన్,ఏప్రిల్4(ప్రభాతవార్త):**

ఆనాధ శవానికి అన్నం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అన్నం శ్రీనివాసరావు శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.ఇటీవల నాలుగు రోజుల క్రితం ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని మామిళ్లగూడెం ప్రాంతంలో సుమారు 50 సంవత్సరాల గుర్తుతెలియని మతి స్థిమితం లేని వ్యక్తి రైలు ఢీకొని మృతిచెందగా ఆ మృతదేహాన్ని ఖమ్మం రైల్వే పోలీస్ వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చ్యురిలో భద్రపరిచినారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున గుర్తు తెలియని అనాధ మృతదేహంగ భావించిన రైల్వే పోలీస్ వారు ఈ అనాధ మృతదేహాన్ని అంత్యక్రియలు చేయు నిమిత్తం ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి లిఖిత పూర్వకంగా అంత్యక్రియల అంగీకార పత్రాన్ని అన్నం పౌండేషన్ కి ఇచ్చినారు వెంటనే స్పందించిన అన్నం పౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఎం.మురళీకృష్ణ వైద్యశాల సిబ్బంది సమక్షంలో బల్లేపల్లి వైకుంఠధామానికి తరలించి దహన సంస్కారం చేశారు.ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.



## తమ్మినేని వీరభద్రంని పరామర్శించిన టీడీపీ నేతలు

**ఖమ్మం అర్బన్, ఏప్రిల్ 4(ప్రభాతవార్త):**

సి పి ఎం సీనియర్ నాయకులు తమ్మినేని వీరభద్రం ని పరామర్శించిన తెలిసిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడిపి జిల్లా నాయకులు పరామర్శించారు. శనివారం ఖమ్మం నగరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి గ్రామంలో తీవ్ర అస్వస్థతకు గురై తన నివాసంలో చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకొంటున్న సిపిఐమ్ అగ్రనేత శ్రీ తమ్మినేని వీరభద్రంని పరామర్శించి త్వరగా పూర్తిగా కోలుకోవాలని కోరారు. వీటితోపాటు పాలేరు నియోజకవర్గ టీడీపీ భాద్యులు జిల్లా టీడీపీ మాజీ మాజీ ఉపాధ్యక్షులు కొండబాల కరుణాకర్ కూసుమంచి మండల టీడీపీ అధ్యక్షులు మందపల్లి కోటేశ్వరరావు జిల్లా టిడిపినాయకులు నాగళ్ళ శ్రీనివాసరావు నాయకులు నల్లమోతు సత్యనారాయణ టీడీపీ అభిమాని బి రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 19న తెలంగాణ మోడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష

**- జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని**

**ఖమ్మం విద్యా విభాగం ఏప్రిల్ 04 ప్రభాతవార్త:**



202627 విద్యా సంవత్సరానికి తెలంగాణ మోడల్ స్కూల్స్ లో 6వ తరగతి ప్రవేశాలు, 7 నుండి 10వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం నిర్వహించే కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతి పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుండి 10వ తరగతుల పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశ్నాపత్రాల లీకేజీ వంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి పుకార్లు గమనించినట్లయితే వెంటనే జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారికి సమాచారం అందించాలని తెలిపారు.టీజీ మోడల్ స్కూల్ కారేపల్లి, జెడ్పీఎస్ఎస్ కారేపల్లి, టీజీ మోడల్ స్కూల్ టేకులపల్లి కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించబడతాయని తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా విద్యా శాఖ అధికారిణి వెల్లడించారు.

## మానవ వినియోగానికి పనికిరాని, పాడైన చక్కెర వేలం

**- పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత**



**ఖమ్మం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్ ద్వారా జిల్లాలో మానవ వినియోగానికి పనికిరాని, పాడైపోయిన చక్కెర కోసం వేలం పాట నిర్వహిస్తున్నట్లు పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో మొత్తం 23.842 మెట్రిక్ టన్నుల చక్కెర వేలం వేయనున్నట్లు, ఖమ్మం అర్బన్, నేలకొండపల్లి, వైరా, ఎన్కూరు, సత్తుపల్లి ఎం.ఎల్.ఎస్. పాయింట్లలో వేలం పాట నిర్వహించబడతాయని పేర్కొన్నారు.ఖమ్మం అర్బన్‌లో 0.538 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 8న, నేలకొండపల్లిలో 5.013 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, ఎన్కూరులో 0.067 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న ఉదయం 11.00 గంటలకు, అలాగే వైరాలో 12.523 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 9న, సత్తుపల్లిలో 5.701 మెట్రిక్ టన్నులకు గాను ఏప్రిల్ 10న సాయంత్రం 4 గంటలకు వేలం నిర్వహించ బడతాయని తెలిపారు.తెలంగాణలోని డిస్టిల్లరీ యూనిట్ల నుండి టన్నులు ప్రాతిపదికన వేలం రేట్లు ఆహ్వానించబడతాయని, వేలం విజేత అన్ని ఎత్తే, శుభ్రపరిచే ఖర్చులను భరించాల్సి ఉంటుందని ఆ ప్రకటనలో తెలిపారు.




## ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరం

- విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారు
- ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి
- విలేకర్ల సమావేశంలో జార్జి రెడ్డి పిడిఎస్‌యు రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వరరావు

**ఖమ్మం ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**




ఫీజు రీయింబర్స్మెంట్ పై హై కోర్టు వ్యాఖ్యలు బాధాకరమని,తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ సకాలంలో విడుదల చేయడంలో ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జార్జి రెడ్డి పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ ఎస్ నాగేశ్వర రావు మాట్లాడుతూ... విద్యార్థుల విద్యా భవిష్యత్ పై నీలి నీడలు కమ్ముకున్నాయని,విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని, ప్రభుత్వం ఫీజు బకాయిలు విడుదల్లో నిరక్ష్యాన్ని నిరసిస్తూ తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు అనేక రోజులుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వాలు ఫీజు బకాయిలు విడుదల చేస్తామని గడువులు పెడుతూ కాలం గడుపుతున్నాయి, కానీ నిధులు మాత్రం రిలీజ్ చేయడం లేదని ఆవేదన వెల్లుబుచ్చారు. సహజంగాప్రభుత్వాలు తమ బాధ్యత విస్మరించిన సందర్భంలో కోర్టులు ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా వ్యహరించేలాగా ఆదేశాలు ఇస్తుంటాయని కానీ ఇక్కడ మాత్రం విద్యార్థులపై భారం కలిగించేలా తాజా ఆదేశాలు ఉన్నాయని, తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఇటీవల ఇచ్చిన (ఏప్రిల్ 03 ) తాజా తీర్పు విద్యార్థులలో గందరగోళం కలిగించిందని,ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తానని వాగ్దానం చేసిన ఫీజు రీయింబర్స్ ప్రభుత్వం ఇవ్వకపోతే ముందస్తుగా విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేసుకోవడానికి ప్రైవేట్ కలశాల యాజమాన్యాలకు అనుమతి ఇవ్వడం అంటే పేద విద్యార్థుల విద్యపై భారం మోపడమే అవుతుందని విమర్శించారు.గౌరవ కోర్టు ఈ తీర్పు ను సమీక్షి ంచి, ప్రభుత్వం హామీ ప్రకారం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వవలసిన కోరారు. రాష్ట్రంలో సుమారు 10 వేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్ నిధులు పెండింగ్ లో ఉన్నాయి. దఫా దఫాలుగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇంతవరకు ఆ హామీని అమలు చేయడం లేదని, దీని వలన లక్షలాది విద్యార్థుల విద్యా భవిష్యత్ గందరగోళంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. . దేశ అభివృద్ధికి కీలకమైన మానవ వనరులు మీద, విద్యా రంగం మీద ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యహరించేలగా, రాజ్యాంగం విద్యార్థులకి కల్పించిన హక్కులు పరిరక్షి ంచేలా, ప్రభుత్వాలు బాధ్యతాయుతంగా పాలన చేసే విధంగా గౌరవ న్యాయస్థానాలు ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్ నిధులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జార్జిరెడ్డి పి డి ఎస్ యు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ కె.స్వాతి, ఖమ్మం జిల్లా అధ్యక్షులు మందా సురేష్,జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి రాము, జిల్లా గర్ల్స్ కన్వీనర్ పైండ్ల శ్యామల తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పేదలను గుర్తించడమే సమ్మిళిత జీవనోపాధి లక్ష్యం

**పినపాక,ప్రభాతవార్త,ఏప్రిల్ 04:**

తెలంగాణ సమ్మిళిత జీవనోపాధి కార్యక్రమన్ని భూపాలపట్నం గ్రామంలో నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ తోలెం స్వప్నకు సిఆర్పి అప్జల్ ఖాతున్ తెలిపారు.ఈ సందర్భంగా భూపాలపట్నం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అత్యంత పేదలను గుర్తించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు.అత్యంత పేదలను గుర్తించి వారి అభివృద్ధికి ప్రణాళికలు ఏర్పాటు చేయనున్నాట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరీష,సెర్ప్ సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






# ఎట్టకేలకు హై లెవల్ బ్రిడ్జి పనులు ప్రారంభం

## - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన సర్పంచ్

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఏప్రిల్ 04:**

అశ్వాపురం మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామ పంచాయతీ లో అంచనా వ్యయం 25 లక్షల తో నిర్మితమవుతున్న బ్రిడ్జి పనులు శుక్రవారం ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మచ్చా నరసింహారావు మాట్లాడుతూ,గత కొన్ని ఏళ్లుగా ఇక్కడ బ్రిడ్జి లేకపోవటం రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని,ఎట్టకేలకు తమ విజ్ఞప్తి మేరకు బ్రిడ్జి కి నిధులు మంజూరు చేసిన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కు గ్రామ ప్రజలందరి తరుపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మల్లెల మడుగు అభివృద్ధి విషయం లో రాజీ పడేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,తూము పెద్దరాఘవులు,ఆవుల రవి, బేతం రామకృష్ణ, బచ్చు వెంకటరమణ,మానాది వెంకన్న,చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.



# మాజీ సీఎం క్యాంప్ ఆఫీస్‌పై దాడి దుర్మార్గం

## - పినపాక మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జిల్లా రేగా

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 04:**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి దుర్మార్గం అనిఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు.ఆయన శనివారం ప్రభాత వార్త తో మాట్లాడారు.మాజీ సీఎం క్యాంపు ఆఫీసు కు కూడా రక్షణ ఇవ్వలేని స్థితిలో మన పోలీసులు ఉన్నారా అని ప్రశ్నించారు. దాడి జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న పోలీసులు కనీసం అడ్డుకోకపోవడం సరైన పద్ధతి కాదని అన్నారు.కాంగ్రెస్ కు రోజులు దగ్గరపడ్డాయి అందుకే రెచ్చిపోతున్నారని అన్నారు.అభివృద్ధి చేస్తారని ప్రజలు అధికారం ఇస్తే, మీరు అరాచకాలు చేస్తున్నారని అన్నారు. కూల్చుడు, కూలగొట్టుడు, దాడి చేసుడే రేవంత్ రెడ్డి ప్రభుత్వం లక్ష్యమాఅని అన్నారు.వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం అని అన్నారు.మాకు అభివృద్ధి చేయ్యడమూ తెలుసు, అరాచక శక్తులను కట్టడి చేయ్యడమూ తెలుసు అన్నారు. ప్రజల ఆస్తులపై పాలకులే దాడులు ఇంతకంటే దారుణం ఏముంది అన్నారు. ఇది ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి పాలకులు సిగ్గుపడాలన్నారు.ప్రతిపక్షాలపై దాడులు హీరో ఇజం కాదు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేసి చూపెట్టండని అన్నారు.ఇటువంటి దాడులకు అదిరేది బెదిరేది లేదన్నారు.దాడి చేస్తున్నప్పుడు చోద్యం చూసిన పోలీసులు , ఇప్పటికైనా కేసులు నమోదు చేయాలి. దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలి

## - మణుగూరు మండలం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 04:**

ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధాన్ని ఆపాలని, యుద్ధం కారణంతో గ్యాస్, పెట్రోల్, డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్మకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం మణుగూరు పట్టణంలో మండలం అఖిలపక్ష పార్టీలు,ప్రజాసంఘా ఆధ్వర్యంలో యుద్ధాన్ని వ్యతిరేకిస్తూ శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం అమెరికా ప్రపంచ దేశాలపై దాడులు, యుద్ధాలు చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తూ, ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని ధిక్కరిస్తూ, అంతర్జాతీయ న్యాయసూత్రాలను



ఉల్లంఘించి, ప్రపంచ పోలీసుగా వ్యవహరిస్తుందన్నారు. జీవ రసాయనాలు ఉన్నాయనే పేరుతో ఇరాక్ అధ్యక్షుడు సద్దాం హుస్సేన్ ను ఉరి తీయించిందన్నారు. అదేవిధంగా వెనుజులా అధ్యక్షుడిని భార్యా సమేతంగా బంధించి అమెరికాలోజైల్లో పెట్టిందన్నారు.ఇప్పుడు ఏకపక్షంగా అమెరికా, ఇజ్రాయిల్ ఇరాన్ పై యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని, అతని కుటుంబాన్ని చంపి, ఆ దేశ పసిపిల్లలను చంపి యుద్ధాన్ని కొనసాగిస్తూ తీవ్ర నష్టం చేస్తుందన్నారు. ఈ యుద్ధం వలన ఆ దేశాల ప్రజలే కాకుండా, ప్రపంచ దేశాల ప్రజలు కూడా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి, నిత్యవసర సరుకుల ధరలు పెరిగి మన దేశ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అసంక్రమిత వ్యాధులపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 04:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అన్ని ఆమ్ సెంటర్స్, ఆరోగ్య ఉప కేంద్రాలలో అన్ని గ్రామాల్లో 30 సం పై బడిన వారందరికీ బీపీ, షుగర్ పరీక్షలు చేసి నిర్ధారణ ఐతే ప్రభుత్వ ఆసుపత్రి నుంచి మందులు ఇవ్వడం జరుగుతుందని డా.సునీల్ తెలిపారు. ఆయన శనివారం విఠల్ రావు నగర్ , రాజుపేట గ్రామంలో జరుగుచున్న క్యాంప్ ను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కొనసాగుతుంటుందని తెలిపారు. అలాగే టిబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ లో భాగంగా టిబి లక్షణాలు వ్యాప్తి, నివారణ గురించి



వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్, కృష్ణ , లక్ష్మీ ్మ , మనీషా పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి హేయనీయం

## - బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్

**అశ్వాపురం, ప్రభాతవార్త,ఏప్రిల్ 04:**



తెలంగాణా తొలి ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ అధినేత,,ప్రస్తుత గజ్వేల్ నియోజకవర్గ శాసనసభ్యులు కెసిఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి అత్యంత హేయనీయమైన చర్య అని అశ్వాపురం మండల బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శనివారం ఒక ప్రకటన లో ఖండించారు.అశ్వాపురం మండల పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ దాడులతో ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అపహాస్యం చేస్తోందని,.గజ్వేల్ లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జరిగిన కాంగ్రెస్ గూండాల దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వం లోని పార్టీ నేతలు రాజకీయ స్వార్థప్రయోజనాల కోసం దాడులు చేయడం సరికాదన్నారు.ఈ తరహా దాడులు,విధ్వంసాలతో ప్రజలను ప్రతిపక్ష పార్టీలని భయభ్రాంతులకు గురిచేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. భయపెట్టి దాడులు చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయాలన్నది కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు.ఆరు గ్యారంటీ లను అమలుచేయ లేక ప్రజల దృష్టిని మళ్లించడానికి ఇటువంటి కార్యక్రమాలను ప్రభుత్వం లోని పెద్దలు ప్రోత్సహిస్తున్నారని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన మాట ప్రకారం వాటిని నెరవేర్చేదాకా ప్రధాన ప్రతిపక్షం గా బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల పక్షాన పోరాడుతుందన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని అకస్మికంగా పరిశీలించిన ఎంపీడీవో

**అశ్వాపురం, ప్రభాతవార్త,ఏప్రిల్ 04:**



మనలంలోని మారుమూల గిరిజన గ్రామం మనబోతులపాడు గ్రామపంచాయతీ ఎంపిపియస్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన మెనూ ను అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు పరిశీలించారు.భోజనాన్ని మెనూ తప్పకుండా పాటించాలని , విద్యార్థుల ఆహార విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని స్కూలు ప్రధానోపాధ్యాయులను వారు ఆదేశించారు. అనంతరం మనుబోతులపాడు గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పనులకు గాను వర్కింగ్ మేట్ ఎంపిక గురించి గ్రామస్తులు మరియు ఉపాధి హామీ కూలీలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోడియం పవన్ కుమార్ ఉపాధి హామీ ఏ.పీ.ఓ సీతారామయ్య పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, నాగేశ్వరరావు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:** నేడు (ఆదివారం) జిల్లా కేంద్రంలో నిర్వహించు స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలలో ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు ఎన్టీఆర్ సర్కిల్ బైపాస్ రోడ్ లో గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఉదయం 900 గంటలకు పూల మాల అలంకరణ, ఉదయం 1030 గంటలకు ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దనున్న అంబేద్కర్ భవన్ లో నిర్వహించు డాక్టర్ బాబు జగ్జీవన్ జయంతి ఉత్సవాల్లో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ నాయకులు, అన్ని వర్గాల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం



**ఇల్లందు అర్బన్,ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
సింగరేణిలో మితిమీరి న రాజకీయ జోక్యం వలన నూతన గనులు ప్రారంభం కావడం లేదని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజకుమార్ అన్నారు. శనివారం ఇల్లందు పట్టణంలోని విట్టల్ రావు భవన్ నందు జరిగిన ఏఐటీయూసీ బ్రాంచ్ కమిటీ సమావేశంలో కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థకు ఇల్లందు నూతన జెకె 5 ఓ సి, కోయగూడెం ఓసి 3 ప్రాజెక్టులను అప్పగించి సింగరేణి మనుగడను కాపాడాలని ఆయన అన్నారు. నూతన జెకె 5 ఓసి టెండర్, కోయగడ ఓసి టెండర్లు అయిపోయి సంవత్సరకాలం గడిచిన ఇప్పటికి వారి టెండర్లను రాజకీయ నాయకుల అండతో కొనసాగించడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. సింగరేణిలో మెడికల్ బోర్డును పునరుద్ధరించి 300 మంది డిపెండెంట్ లకు ఉద్యోగాలు ఇయ్యాలని డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికులు సొంత ఇల్లు నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. కార్మికుల మారు పేర్ల సమస్య పరిష్కరించాలని, సింగరేణిలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు. సింగరేణి స్థితిగతులు కార్మికుల సమస్యలపై ఎప్పుడు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నిరంతరం పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడు దాసరి రాజారాం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు గుగులోత్ కృష్ణ,ఫిట్ కార్యదర్శులు వాడపల్లి జయరాజ్,దాట్ల వేంకటేశ్వర్లు, ఓరెం శ్రీనివాస్, గఫార్, మురహరి, ఎస్ రవి,రామారావు, జంగంపల్లి మోజెస్, వేంకటేశ్వర్లు, కృష్ణ ,ఎస్కే వలి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జడ్జిని కలిసిన ఇల్లందు బార్ నూతన కార్యవర్గం

**- కోర్టు సౌకర్యాలపై చర్చ**

**- న్యాయసేవలో నిబద్ధతకు పిలుపు**



**ఇల్లందు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
ఇల్లందు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు బి. రవికుమార్ నాయక్ నేతృత్వంలోని కార్యవర్గం శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి వసంత్ పాటిల్ సమర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఇల్లందు కోర్టులో మౌలిక సదుపాయాల మెరుగుదల, న్యాయవాదుల సమస్యలు, కేసుల వేగవంత పరిష్కారం వంటి అంశాలపై చర్చ జరిగింది. న్యాయవాదులు నిబద్ధతతో పనిచేసి పేదలకు న్యాయం అందించాలన్నారు న్యాయమూర్తి. అధ్యక్షుడు రవికుమార్ నాయక్ తనపై నమ్మకం ఉంచిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలుపుతూ, బార్ ప్రతిష్టను పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# శరత్ మాక్స్ విజన్ సహకారంతో కంటి వైద్య శిబిరం

**- 13వ వార్డు ప్రజలకు సేవలు వినియోగించుకోవాలి**

**- కౌన్సిలర్ దండు సారయ్య**





**ఇల్లందు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
మున్సిపల్ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో 13వ వార్డు కౌన్సిలర్ దండు సారయ్య ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సహకారంతో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మాట్లాడుతూ 13వ వార్డు ప్రజలకు శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వివిధ రకాల కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అవసరమైన వారికి కళ్లద్దాలతో పాటు ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి 13వ వార్డు ప్రజల నుండి అనూహ్య స్పందన వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శరత్ మాక్స్ విజన్ కంటి హాస్పిటల్ సిబ్బంది, 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా రన్ ఫర్ జీసస్

**ఇల్లందు రూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
గుడ్ ఫ్రై డే ను పురస్కరించుకొని శనివారం అన్ని చర్చిల సంఘాల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ను ఘనంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏసు క్రీస్తు శాంతి సందేహాలు, ఆయన గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ సాధనపల్లి క్రాంతి, ఫాస్టర్లు పాల్ దినకర్, జూన్సన్, సెల్వరాజు, చార్లెస్, పాశం రాకేష్ కిరణ్, పాశం రోహిత్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా శ్రీ కృష్ణస్వామి ఆలయ జీవద్వజ ప్రతిష్ట మహోత్సవం



**గుండాల, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పోతిరెడ్డి గూడెం గ్రామంలో శ్రీ కృష్ణ స్వామి ఆలయ జీవద్వజ ప్రతిష్ట మహోత్సవ వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసం పాపమ్మ గుడి నిర్మాణం చేపట్టగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు ప్రమీల, మానాల ప్రణీత్ యశశ్విని దంపతులు విగ్రహాలతో పాటు ఆలయంలో కావాల్సిన వివిధ రకాల అలంకరణ, పూజా సామాగ్రిని అందజేశారు. పూజారులు కేతముక్కల పవన్ కుమార్ శర్మ, శ్రీరంగం సనత్ ఆధ్వర్యంలో ఏకహ్నిక దీక్షతో బ్రహ్మగోత్తములచే అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా శ్రీ కృష్ణ స్వామి ఆలయ జీవద్వజ శిఖర ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించారు. దీంతో పాటు వివిధ రకాల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాల, ఆలయంలో ప్రత్యేక పూజలు



చేశారు. అనంతరం భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొర వాగబోయిన చంద్రయ్య, పటేల్ పెండకట్ల బుచ్చయ్య, పూజారి పూనం ప్రభాకర్, పెద్ద రైతు ఊకే పగడయ్య, ఊకే బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# రాష్ట్రంలో రౌడీల రాజ్యం సాగుతుంది

**- మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ**

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



గజ్వేల్ కేసీఆర్ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అల్లరి మూకలు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి ఆఫీసు మీద దాడి చేసి ఫర్నిచర్ ని ధ్వంసం చేయడాని ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంఛార్జ్ బానోతు హరిప్రియ నాయక్ తీవ్రంగా ఖండించారు.. సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీమతి బానోత్ హరిప్రియ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ... గాంధీ వాదం అని చెప్పుకుంటూ నే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలన చేస్తుంది అని ప్రసంగాలలో సమావేశాలలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ రేవంత్ రెడ్డి మాటలు విని కాంగ్రెస్ కార్యకర్తలు రౌడీలుగా రెచ్చిపోతున్నారని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎత్తయిన గాంధీ విగ్రహాలు నిర్మించాలని, సమావేశాల్లో చెప్పాలి చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో ఎందుకు గాంధీయవాదాన్ని అనుసరించడం లేదు అని ప్రశ్నించారు. ఇదేనా మీ ఇందిరమ్మ పాలన అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా వినాశనం విధ్వంసం, దాడులు, కొట్లాటలు, లాక్కోవడం, ఇల్లు కూలగొట్టడం ఇటువంటి అరాచకాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది తప్ప ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా ప్రభుత్వాన్ని నడపడం లేదని అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్రానికి 10 సంవత్సరాలు పరిపాలన అందించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కార్యాలయానికి రక్షణ అందించే స్థితిలో తెలంగాణ పోలీసులు లేరా అని ప్రశ్నించారు.

# స్మశాన వాటిక కోసం పోరాటం..

**- ఇందిరానగర్‌కు త్వరలో స్థలం?**

**ఇల్లందు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**
మండలంలోని ఇందిరానగర్ గ్రామపంచాయతీకి స్మశాన వాటిక స్థలాన్ని కేటాయించాలనే డిమాండ్ మళ్లీ ముందుకు వచ్చింది. ఈ సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రజాప్రతినిధులు శనివారం అధికారులను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఇల్లందు ఎఫ్డిఓ కరుణాకర చారి, ఫారెస్ట్ రేంజర్ చలపతి రావులను ఎమ్మెల్యే పిఏ రాజేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, ఇందిరానగర్ సర్పంచ్ పాలెం లలిత తదితరులు కలిసి స్మశాన వాటిక స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి గ్రామంలో ఉన్న ఈ దీర్ఘకాలిక సమస్యను దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై ఎమ్మెల్యే స్పందించి వెంటనే ఎఫ్డిఓతో మాట్లాడినట్లు సమాచారం. ప్రజాప్రతినిధులు పేర్కొన్న వివరాల ప్రకారం, సుమారు 50 ఏళ్లుగా వడ్డెర కులానికి చెందిన వారు ఒకే స్థలంలో దహన సంస్కారాలు నిర్వహించుకుంటూ వస్తున్నారు. అయితే అధికారికంగా స్మశాన వాటికగా గుర్తింపు పొందిన స్థలం లేకపోవడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందిరానగర్ గ్రామపంచాయతీకి ఇప్పటికీ ప్రత్యేక స్మశాన వాటిక లేకపోవడం బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమస్యను ఆలస్యం చేయకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ విషయంపై ఎఫ్డిఓ సానుకూలంగా స్పందించి, సమస్యను కాలయాపన లేకుండా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పులి సైదులు, కాంగ్రెస్ నాయకుడు కాకటి భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.



## దమ్మపేటలో క్రైస్తవుల శాంతియుత ర్యాలీ

### పాల్గొన్న ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

*దమ్మపేట, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:*

బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ పేరిట ప్రపంచ శాంతిని, క్రైస్తవుల ఐక్యతను కోరుతూ శాంతియుత ర్యాలీ పెద్ద ఎత్తున దమ్మపేటలో శనివారం జరిపారు. ఈ శాంతియుత ర్యాలీలో అశ్వరావుపేట శాసనసభ్యులు ఆదినారాయణ పాల్గొని సంఘీ







భావం తెలిపారు. క్రైస్తవులందరూ ఐక్యత కలిగి రన్ ఫర్ జీసస్, గాడ్ వే వంటి కార్యక్రమాలు, ప్రపంచ శాంతిని, క్రైస్తవుల ఐక్యతను తెలియజేసే మంచి కార్యక్రమాలని కొనియాడారు. ఐక్యతను, శాంతియుతను పెంపొందించే కార్యక్రమంలో నన్ను బాగస్వామ్యం చేసినందుకు పాస్టర్స్ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బహుజన దమ్మపేట మండల పాస్టర్స్ కమిటీ వారు మాట్లాడుతూ క్రైస్తవ హక్కులను, భావ ప్రకటన స్వేచ్ఛను, సువార్త, మతపరమైన స్వేచ్ఛను హరిస్తున్న వారి దుశ్చర్యలను తీవ్రంగా ఖండించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన దమ్మపేట మండల పాస్టర్ కమిటీ అధ్యక్షులు సెభాష్టియన్, సెక్రెటరీ క్రాంతి కుమార్, ఆదివాసి పాస్టర్స్ జాతీయ అధ్యక్షులు కుర్సం నిరీక్షణరావు, కమిటీ పెద్దలు ఎలికే ఏసు పాదం, దైవప్రసాద్, రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రారంభించిన జూపల్లి రమేష్ బాబు

*అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వరావుపేట సి ఎస్ ఐ టౌన్ చర్చి ఆధ్వర్యంలో శనివారం ఉదయం రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ రన్ ఫర్ జీసస్ కార్యక్రమాన్ని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు ఐక్యంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ మతాన్ని ప్రేమించి ఆదరించుకుంటూ పరమతాన్ని గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ ఐ టౌన్ చర్చి పాస్టర్ సామబత్తిన సుధాకర్, సంఘస్తులు మున్సిపాలిటీ పరిధిలోని పలు చర్చిల పాస్టర్లు, మండలంలోని పలు సంఘాల క్రైస్తవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.




## అర్బన్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు

*దమ్మపేట, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:*

దమ్మపేట పంచాయితీ పరిధిలో గల అర్బన్ కాలని అంగన్వాడీ కేంద్రంకు 11మందితో కూడిన ప్రత్యేక కమిటీని శనివారం ఏర్పాటు చేశారు. ఇందులో చైర్ పర్సన్‌గా సర్పంచ్ పి రమాదేవి, వార్డు సభ్యుడు రూపా రాంబాబు, ఆశా కార్యకర్త ఎన్ రమణ, గర్భిణి పి రష్మి, బాలింత సిహెచ్ కనకదుర్గ, పిల్లల తల్లులు టి రాజ్యలక్ష్మి ్మ, పి భారతి, ఉపాధ్యాయురాలు ఎండి తస్లీమా, విఓలు సిహెచ్ నాగమణి, వై బిందు, అంగన్వాడి టీచర్ ఎండి గౌస్య లను నియమించారు. ఈ ప్రత్యేక కమిటీ



ఆధ్వర్యంలో అంగన్వాడీల నిర్వహణ, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ, ఆహారా తనిఖీ, శుభ్రత, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరు, ప్రతి నెలా సమావేశం ఏర్పాటు, అంగన్వాడీ కేంద్రం పనితీరు, మందు బిళ్ళల పంపిణి, ఆరోగ్య పరీక్షలు నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు అందరు సహకరించాలని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, శంకరవర అయ్యప్ప, అప్పారావు, ఎండి బాబ్ జానీ, పగడాల గోపి, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు టీచర్ సిహెచ్ సుమతి, హెల్పర్లు సిహెచ్ విజయ, కే ఆదెమ్మ పాల్గొన్నారు.

## దమ్మపేటలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

*దమ్మపేట, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:*

దమ్మపేట పంచాయతీలో శనివారం ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు జరిగాయి. ప్రధాన రహదారి వెంబడి గల డ్రైనేజీల్లో పేరుకుపోయిన పూడికను పారిశుధ్య సిబ్బంది తొలగిస్తుండగా సర్పంచ్ పగడాల రమాదేవి, వార్డు సభ్యురాలు దాసరోజు సరితలు పరిశీలించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ దుర్గంధం వెదజల్లుతున్న డ్రైనేజీలను శుభ్రం చేసి, దోమల నివారణ చర్యలు చేపట్టె ఉద్దేశ్యంతో క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నామని ప్రజలు సహకరించాలన్నారు. మురుగు నీరు నిల్వ ఉండకుండా, చెత్త వేయకుండా, చెత్త పెరగకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, దాసరోజు రామారావు, చిలకా శ్రీను, శంకరవర అయ్యప్ప, ఉల్వాల రాంబాబు, పగడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

## పేట వైద్యశాలలో బాల భీముడి జననం

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బాలభీముడి ఓ తల్లిజన్మనిచ్చింది. మండలంలోని అచ్చుతాపురంకు చెందిన మహిళకు శుక్రవారం రాత్రి రాగా సుఖ ప్రసవం, నార్మల్ డెలివరీ ద్వారా 4.5 కిలోల బరువున్న శిశువుకు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. సాధారణంగా ఇంత భారీ బరువున్న శిశువులకు శస్త్రచికిత్స ద్వారా మాత్రమే ప్రసవం చేస్తారు. కానీ అశ్వారావుపేట వైద్య సిబ్బంది తమ నైపుణ్యంతో నార్మల్ డెలివరీ చేసి చరిత్ర సృష్టించారు. ఈ ప్రసవం ప్రసూతి వైద్యురాలు డా. మోనిక పర్యవేక్షణలో, నర్సింగ్ ఆఫీసర్ శ్రీమతి ప్రమీల రాణి నిర్వహించారు. ఈ సంఘటన ప్రభుత్వ






## ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండాలి

### టిపిటియఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

*దమ్మపేట రూరల్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*

ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు ఉపాధ్యాయులు కట్టుబడి ఉండాలని టీపీటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూటారి రాజు అన్నారు. డిపిటీఎఫ్ దమ్మపేట మండల శాఖ ఏహెచ్ఎస్ పార్కలగండి పాఠశాలలో శనివారం మండల జనరల్ సమావేశము జిల్లా కార్యదర్శి బి.హనుమంతు




ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముటారి రాజు, టి పి టి ఎఫ్ రాష్ట్ర అకాడమిక్ సెల్ సభ్యులు రామాచారి, జనరల్ సెక్రెటరీ జోగా రాంబాబు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని, పాఠశాలలను ఉపాధ్యాయ పోస్టులను కాపాడుకోవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాఠశాలలను కార్పొరేట్ ,ప్రైవేటు రంగానికి ప్రోత్సహించే విధానాన్ని వ్యతిరేకించాలన్నారు. సంఘ నిర్మాణం నిబంధనల గురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఉపాధ్యాయులు ,విద్యార్థులకు వారి యొక్క తల్లిదండ్రులకు సమాజానికి రోల్ మోడల్ గా ఉండాలని తెలిపారు.ఉపాధ్యాయ వృత్తి సంఘమైన టిపిటిఎఫ్ ఎల్లప్పుడూ విద్యా రంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం, సమాజ శ్రేయస్సు కొరకు పోరాడుతుందని అందువలన ఉపాధ్యాయులందరూ పోరాట స్ఫూర్తి కలిగి ఉండాలని తెలిపారు. తదుపరి మండల శాఖలో ఉన్న ఖాళీ పోస్టులను ఎంపిక చేశారు. మండల అధ్యక్షుడిగా బి. శ్రీరామ్మూర్తి, మండల ప్రధాన కార్యదర్శిగా ఈ. మల్లేశం లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎస్. వెంకటేశ్వర్లు జిల్లా కౌన్సిలర్ గా కొనసాగుతారని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ కార్యదర్శి కౌన్సిలర్ బి. చెన్నారావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గజ్వేల్ బిఆరఎస్ క్యాంపు కార్యాలయంపై దాడి అప్రజాస్వామికం

### అశ్వారావుపేట బిఆరఎస్ పార్టీ

*అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 04 ప్రభాతవార్త:*

గజ్వేల్‌లో కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు చేసిన దాడిని అశ్వారావుపేట బిఆరఎస్ పార్టీ శ్రేణులం తీవ్రంగా ఖండిస్తున్నామని టౌన్ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ పేర్కొన్నారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి దాడుల సంస్కృతి పెరిగిపోయిందన్నారు. రాజకీయ స్వార్థం కోసం ప్రతిపక్షాల కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు అన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన ప్రభుత్వమే ఇలాంటి విధ్వంసాలకు పాల్పడటం సిగ్గుచేటు అని ప్రజలను, ప్రతిపక్ష పార్టీలను భయపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ కుట్రలను బిఆరఎస్ కార్యకర్తలుగా మేము గట్టిగా తిప్పికొడతామని అన్నారు. గజ్వేల్ ఘటనకు బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని అశ్వారావుపేట బిఆరఎస్ పార్టీ తరపున మేము డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.



# రైల్వేలైన్ భూసేకరణపై కలెక్టరేట్ లో సమావేశం

**ఎకరాకు.19 లక్షలు, గజానికి రూ. 6300 చెల్లిస్తామన్న అధికారులు**

**10 శాతం పెంచాలని ప్రాధేయపడ్డ నిర్వాసితులు..**

**జేసీ, ఎస్డీఎల్ సీ తో ఫోన్ లో మాట్లాడిన ఎమ్మెల్యే ..**

**మరో సమావేశంలో రేటు ఫైనల్ చేద్దామని అధికారులతో చెప్పిన ఎమ్మెల్యే**

*కారేపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

రైల్వే లైన్ డబ్బింగ్ పనుల కోసం భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు విషయంపై అధికారులకు రైతులకు మధ్య జరిగిన చర్చలు మరోసారి విఫలం కావడంతో వారం రోజులలో మరో సమావేశం ఏర్పాటుకు అధికారులు నిర్ణయించారు. వివరాల్లోకెళ్తేడోర్నకల్ భద్రాచలం రోడ్ రైల్వే లైన్ డబ్లింగ్ పనుల కోసం భూసేకరణ చేసిన భూములకు రేటు విషయంలో చర్చించేందుకు ఖమ్మం జిల్లా భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి సింగరేణి గ్రామానికి చెందిన భూ నిర్వాసితులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఖమ్మం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ నిర్ణయించిన రేటును స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ప్రకటించారు. వ్యవసాయ భూమికి ఎకరానికి 19 లక్షల రూపాయలు, ఇళ్ల స్థలాలకు గజానికి రూ. 6300 చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతాల భూసేకరణలో చెల్లించిన రేట్లనే చెల్లిస్తామని అధికారులు పేర్కొనడంతో దానికి నిర్వాసితులు అంగీకరించలేదు. నాన్ ఏజెన్సీ విషయంలో అక్కడి భూముల ధరలను కూడా పరిగణలోకి తీసుకొని మానవతా దృక్పథంతో న్యాయం చేయాలని బాధితులు కోరారు. 10 శాతం అయినా పెంచాలని భూ నిర్వాసితులు ప్రాధేయపడ్డారు. రెండోసారి ఏర్పాటు చేసిన సమావేశం లో కూడా పరిహారం పెంచడంలో అధికారులు నిర్ణయం తీసుకోకపోవడం తో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సమక్షంలో మరోసారి సమావేశం ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించమని నిర్వాసితులు కోరారు. వారం రోజుల లోపలనే మరోసారి ఏర్పాటు చేసే సమావేశం నాటికి ఆలోచించుకొని నిర్ణయం తెలపాలని అధికారులు పేర్కొన్నారు...అధికారులతో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్...కలెక్టరేట్ లో శనివారం నిర్వాసితులతో ఏర్పాటు చేసిన సమావేశానికి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సిద్ధమయ్యారు. కానీ అత్యవసర పనుల వల్ల కలెక్టర్, జేసీ సమావేశానికి రావడం లేదని తెలపడంతో ఎమ్మెల్యే ఫోన్లో జేసీ శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి తో మాట్లాడారు. రైతులు, ఇళ్ళు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం అందించాలని కోరారు. మరో సమావేశానికి తాను తప్పనిసరిగా హాజరవుతానని అధికారులు, భూ నిర్వాసితులతో చర్చించి ఆ సమావేశంలో రేటు ఫైనల్ చేద్దామని ఎమ్మెల్యే తెలిపారు.



# ఏన్కూరులో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**సోమవారం నుంచి అప్లికేషన్లు స్వీకరణ.**

**పూర్తి పత్రాలతో సమర్పించాలని అధికారులు సూచన.**

*ఏన్కూరు,ఏప్రిల్ 04, ప్రభాతవార్త :*

మండలంలో ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ కోసం ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల నుంచి అప్లికేషన్ల స్వీకరణ సోమవారం నుంచి ప్రారంభ మవుతుం దని మండల ప్రజా పరిషత్ అధికారులు తెలిపారు. అభ్యర్థులు




తమ అప్లికే షన్ కాపీతో పాటు అవసరమైన అన్ని ధృవపత్రాలను జతచేసి..ఏప్రిల్ 8వ తేదీ లోపు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని వారు సూచించారు. ఈ విషయాన్ని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి(ఎం పీడీఓ)ఇన్ చార్జ్ తుమ్మలపల్లి కృష్ణ..ఎంపీవో జీవీఎస్ నారాయణ వెల్లడిం చారు. నిర్ణీత గడువు లోపు పత్రాలు సమర్పించని దరఖాస్తులను పరిగణన లోకి తీసుకోబోమని వారు స్పష్టం చేశారు. అభ్యర్థులు ఆలస్యం చేయకుండా వెంటనే అవసరమైన పత్రాలను సిద్ధం చేసి కార్యాలయంలో సమర్పించాలని ప్రభుత్వ పథకాల ప్ర యోజనాలను పొందేందుకు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

# 6న కామేపల్లిలో మెగా వైద్య శిబిరం శిబిరాన్ని

**రోగులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**శిబిరం విజయవంతం కోరుతూ ప్రచారం డాక్టర్ కొండూరి హారిక, డాక్టర్ రంజిత్**

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా ఈనెల 6న కామేపల్లి ప్రభు త్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కొండూరి హారిక, డాక్టర్ రంజిత్ శనివారం తెలిపారు. శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్యపరమైన సలహాలు సూచనలు డాక్టర్లు, వైద్య సిబ్బంది చేయడం జరుగు తుందన్నారు. జనరల్



మెడిసిన్, మహిళ లు, పిల్లలకు కూడా వైద్య సేవలు అందిం చడం జరుగుతుందన్నారు. నేత్ర, దంత,ఎముకలకు సంబంధించిన వైద్య సేవల ను కూడా ప్రముఖ వైద్యులతో అందించ డం జరుగుతుందన్నారు. ఈ శిబిరాన్ని రోగులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కోరారు. శిబిరం విజయవంతం కోరు తూ వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మం డల వ్యాప్తంగా ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 6 నుం డి 11 వరకు ఆరోగ్య కార్యక్రమాలతో పాటు వైద్య సేవలపై అవగాహన కార్యక్రమాల ను కూడా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ కె.వెంకటేశ్వర్లు, హెల్త్ అసిస్టెంట్లు గోవింద తిరుమలయ్య, రవి రాజశేఖర్, స్టాఫ్ నర్స్ పుష్పలత, వైద్య సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# కెసిఆర్ క్యాంపు కార్యాలయం పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**వైరా బిఆర్ఎస్ నాయకులు**

*వైరా టౌన్ ఏప్రిల్ 4 (ప్రభాతవార్త)*

భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు గజ్వేల్ క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ రౌడీ ముకలు దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అని వైరా బి ఆర్ ఎస్ నాయకులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారుప్రజాపాలన ముసుగులో నడుస్తున్న గూండా రాజ్యం ఇది. గజ్వేల్ కేసీఆర్ క్యాంప్ ఆఫీసులో రేవంత్ రెడ్డి ఫోటో పెట్టి, ఆఫీసు మీద దాడి చేసి ఫర్నీచర్ ధ్వంసం చేసిన కాంగ్రెస్ అల్లరి మూకలు పై వెంటనే కేసులు నమోదు చేయాలి. క్యాంపు కార్యాలయం అంటే అది ప్రభుత్వ ఆస్తి. ప్రభుత్వ ఆస్తులపై అధికార పార్టీ నేతలు దాడులు చేయడం అరాచక పాలనకు అద్దం పడుతోంది. పోలీసులు దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అని బిఆర్ఎస్ మండల నాయకుడు బాణాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జునరావు, వనమా విశ్వేశ్వరరావు ,పట్టణ అధ్యక్షుడు అప్పం సురేష్ ,కౌన్సిలర్లు కట్టా స్వరూప రాణి ,మాదినేని సునీత ,తిరుపతి శివకుమారి , దొంతేబోయిన వెంకటేశ్వర్లు, చిలక చిన్న కోటయ్య. సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, నాయకులు పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కామినేని శ్రీనివాసరావు, మాదినేని దుర్గాప్రసాద్, మహిళా నాయకురాలు సక్కుబాయి, మాదినేని నాగరాణి ,ఏదునూరి శ్రీనివాసరావు మద్దెల రవి , నూకల వాసు నూకల ప్రసాదు ,మిట్టపల్లి సత్యంబాబు ,మిట్టపల్లి కిరణ్ కుమార్ ,వజినే పల్లి చక్రవర్తి,కారుకొండ బోస్, గుజ్జర్లపూడి దేవరాజ్ ,పారుపల్లి నాగం, గుగులోత్ శివ ,ఆదూరి ప్రేమ్ కుమార్, మెఃడెం కృష్ణంరాజు, కోసురి రామకృష్ణా ,అయినాల కనకరత్నం, మాదినేని లక్ష్మణ్, సత్యనారాయణ, రేచర్ల సైదులు, పుప్పాల అనంతరామయ్య, మాదినేని సత్యనారాయణ, బత్తుల లింగారావు, బత్తుల వెంకటేష్, వేముల రావి పాల్గొన్నారు.




# నీటి ఎద్దడి నివారణకు విస్తృతమైన చర్యలు

**ముమ్మరంగా జరుగుతున్న పారిశుధ్య పనులు**

**సర్పంచ్ దండు ప్రవీణ్**

*కారేపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీలు నీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని శివారు గ్రామాల్లో ముమ్మరంగా పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నట్లు అ ప్పాయి గూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ అన్నారు. మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీలో





శనివారం ముమ్మరంగా సర్పంచ్ దండు ప్రవీణ్ పర్యవేక్షణలో పారిశుధ్య పనులు అవెన్యూ ప్లాంటేషన్ కు వాటర్ ట్యాంకు ద్వారా నీటి సరఫరా చేశారు. తులస్య తండా గ్రామంలో పంచాయతీ సిబ్బందితో డ్రైనేజీ పూడిక తీశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా గ్రామపంచాయతీ శివారు గ్రామాల్లో నిర్దేశించిన లక్ష్యాల కనుగుణంగా పనులు నిర్వహిస్తున్నామన్నారు నీటి ఎద్దడి ఉండే ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేస్తున్నాడు తెలిపారు. పారిశుధ్య పనులకు సంబంధించి గ్రామస్తులు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. పంచాయతీ అభివృద్ధి లక్ష ్యంగా పనిచేస్తున్నామని రాజకీయాలకతీతంగా అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాళ్లగూడెంలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామం లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్డును నిర్మించారు. ఇల్లందు శాసన స భ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు పుచ్చకాయల పుల్లయ్య ఇంటి నుండి న ల్లమోతు చంద్రయ్య ఇంటి వరకు సిసి రోడ్డును శనివారం నిర్మించారు. తొలుత సర్పంచ్ లకావత్ సునీత, ఉపసర్పంచ్ శెట్టి శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ పాలకవర్గ స భ్యుడు పుచ్చకాయల చిన్న వెంకటేశ్వర్లు, మాజీ పాలక వర్గ సభ్యులు నల్లమోతు వెంకట నరసయ్య, నాయకులు మద్దినేని నరసింహారావు, శెట్టి సంతోషరావు, పు చ్చకాయల ప్రభాకర్, కంపసాటి సురేష్, బొంగాని సత్యనారాయణ, బొంగాని కృష్ణ, అంగడాల అనంత రాములు, కోల రమేష్, నల్లమోతు రవికుమార్, నల్లమోతు ముర ళి తదితరులు పాల్గొన్నారు



# సత్తుపల్లి బ్రేక్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే...





**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** సత్తుపల్లి పట్టణంలోని ఏం సూర్ రోడ్లో ఉన్న మోటారు వాహన ప్రాంతీయ కార్యాలయాన్ని ( బ్రేక్ ఇన్స్పెక్టర్ ఆఫీస్) ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సొంత భవనం లేక ఈ కార్యాలయం లో బ్రేక్ ఇన్స్పెక్టర్, వారి సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఉన్నారు. కార్యాలయం సైతం వర్షాలకి కురుస్తుండటం, బాత్రూం లు సైతం సక్రమంగా లేకపోవడంతో ఈ విషయం గతంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెండు బాత్రూంలను, కురుస్తున్న పై స్లాబ్ ను దాదాపు 3 లక్షల రూపాయల బడ్జెట్ మంజూరు చేయించి మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఇక్కడ విధులు నిర్వహించిన జె శ్రీనివాస్ ఖమ్మం బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఇటీవల ఖమ్మం నుండి వచ్చిన బ్రేక్ ఇన్స్పెక్టర్ ఎల్ రాజశేఖర్ జాయిన్ అవ్వడం జరిగింది. కార్యాలయం లో చేసిన మరమ్మతు పనులను పరిశీలించిన ఎమ్మెల్యేను నూతనంగా వీధుల్లో జాయిన్ అయినా బ్రేక్ ఇన్స్పెక్టర్ ఎల్ రాజశేఖర్ సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయంలో వాహనదారులకు రిజిస్ట్రేషన్ లో,, డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రెన్యువల్ తదితర వాటిని సకాలంలో పెండింగ్ లేకుండా చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు బ్రేక్ ఇన్స్పెక్టర్కు సూచించారు. పక్కన ఉన్న ఎంఈఓ కార్యాలయాన్ని పరిశీలించారు. గతంలో హౌసింగ్ శాఖ ఉపయోగించుకున్న భవనాలు శిథిలావస్థలో ఉండటంతో వాటిని ఎమ్మెల్యే పరిశీలించి ఉపయోగం లోకి తీసుకొస్తామని అన్నారు. ఆమె వెంట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహనా కమలపాషా, బొంతు సుమలత వేణు, కౌన్సిలర్లు మందపాటి ప్రభాకర్ రెడ్డి దూదిపాల రాంబాబు, శ్రీనివాసరావు, ఇరువాడ అపర్ణ నాగభూషణం, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ భాష, కాంట్రాక్టర్ వంగర్ రాకేష్ పంచాయతీరాజ్ ఏఈ పూర్ణ తదితర అధికారులు, అనధికారులు హాజరయ్యారు.

## ఆంజనేయ స్వామి గుడిలో పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే...

**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్లో ఇటీవల పునప్రతిష్ఠ చేయబడిన ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయాన్ని శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సందర్శించి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన సండ్ర వెంకట వీరయ్య ని గ్రామ ప్రముఖులు చల్లగుండ్ల నరసింహారావు, టెక్సమో కృష్ణారెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు సాదరంగా



స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

## అమరవాదిని అభినందించిన తుమ్మల

**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా గెలుపొందిన అమరవాది లక్ష్మీ నారాయణ ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా భద్రాచలం రాముల వారి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అమరవాది మాట్లాడుతూ రాజకీయాలలో ఆర్యవైశ్యులకు సమచిత స్థానం కల్పించాలని కోరిన మీదట కాంగ్రెస్ ప్రభుత్వం మీ ఆర్యవైశ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తుమ్మల హామీ ఇవ్వడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ లింబాద్రి,



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు పోలా సుధాకర్, రాష్ట్ర మహాసభ కార్యదర్శి చారుగుండ్ల వి ఎల్ నరసింహారావు తదితర ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..

**- రూ.36 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మండలంలోని రుద్రాక్ష పల్లి పంచాయతీలో రూ 36 లక్షల రూపాయలు విలువైన అభివృద్ధి సంక్షేమపనులను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శనివారం ప్రారంభించారు. రుద్రాక్ష పెల్లి గ్రామంలో 12 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని, రూ 24 లక్షల అంచనా తో నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు ప్రారంభించారు. అనంతరం ఆమె అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి తల్లులకు పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహార పదార్థాలను కేంద్రంలో పరిశీలించారు. అంగన్వాడి చిన్నారులతో కొద్దిసేపు ఎమ్మెల్యే ముచ్చటించారు. అనంతరం గ్రామంలోని ఆంగోతి శ్రీను, లావుడియా శివ ఇరువురు ఇందిరమ్మ ఇల్లు నిర్మించు కోగా అట్టి గృహాలను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయిదయానంద ప్రారంభించారు. ఈ



కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహనా కమల్ పాషా, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, సర్పంచ్, ఉప సర్పంచ్లు పాయం నాగేంద్రబాబు,, ఒగ్గు భూపతిరెడ్డి, బత్తుల భరత్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గంగాజలం, రమాదేవి, టీచర్లు, అధికారులు, అన అధికారులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హాజరైన వారిలో ఉన్నారు.

## మృత ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా

**ములకలపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:** ఉపాధి హామీ పథకంలో చౌటిగూడెం ఫీల్డ్ అసిస్టెంట్గా పనిచేసి అనారోగ్యంతో మరణించిన గడ్డం వారి గుంపు గ్రామానికి చెందిన గడ్డం నాగరాజు కుటుంబానికి ఆర్థిక సహాయన్ని మండల పరిషత్ కార్యాలయంలో శనివారంనాగరాజు భార్య గడ్డం కృష్ణకుమారికి ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన



రూ.1,20,000 ఎక్స్గ్రేషియా చెక్కును ఎంపీడీఓ డి. రామారావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పి. రమేష్ బాబు, ఈజీఎస్ ఏపీఓ హుస్సేన్, పర్యవేక్షకులు వి. విజయరాజు, ఈజీఎస్ సిబ్బంది మరియు మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.




## జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి పని కల్పిస్తాం

**- ఒక్కో పంచాయతీలో 100 మంది కూలీల లక్ష్యం**

**- ఏపీడి కుడుముల విజయభాస్కర్ రెడ్డి**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, ఏప్రిల్ 4:**



2005 నుంచి కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మార్పు అనంతరం త్వరలోనే వికసిత్ భారత్ రోజ్ గార్ అజీవికా హామీ మిషన్ ( గ్రామీణ్ ) పేరుతో నూతన నిబంధనల ప్రకారం ఉపాధి కూలీలకు పని కల్పించడం జరుగుతుందని ఆ పథకం కొత్తగూడెం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ (ఏపీడి) కుడుముల విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉపాధి హామీ పథకంలో ఇప్పటి వరకు 100 రోజుల పని దినాలు ఉండగా, వికసిత్ భారత్ రోజ్గార్, అజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) పథకంగా చేసిన మార్పులో భాగంగా ఆ పనిదినాలను 125 రోజులకు పెంచటం, రోజుకు కూలీలకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ240కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఒక్కో గ్రామపంచాయతీ నుంచి ప్రతి రోజు 100 మంది కూలీలు ఉపాధి పనులకు హాజరయ్యే లక్ష్యంగా ఉపాధి హామీ పథకం సిబ్బంది పనిచేయాల్సి ఉందన్నారు. మారిన నిబంధనల ప్రకారం జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీకి చెందిన ఈకేవైసీ, ఆధార్ లింక్ ప్రక్రియను కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. జియో ట్యాగింగ్ ద్వారా పనులతో పాటు పనుల ప్రదేశాలను గుర్తించిన ప్రకారం పని అంచనాలను ముందుగా తయారు చేయడం జరుగుతుందని తెలిపారు. దీని ప్రకారమే ఈ కేవైసీ పూర్తయిన జాబ్ కార్డు ఉన్న కూలీలకు పని కల్పించడం జరుగుతుందని, తద్వారా పని ప్రదేశంలోనే ప్రతి కూలీకి చెందిన ఫోటోను అప్లోడ్ చేయడం జరుగుతుందని తెలిపారు. కూలీలకు పని కల్పించడంతోపాటు కొలతల్లో తేడా రాకుండా, వారికి సరైన వేతనం అందే విధంగా పూర్తి పారదర్శకంగా పథకం అమలు జరుగుతుందని తెలిపారు. ఈ పథకం ద్వారా పశువులు, మేకల కొట్టాలతో పాటు కోళ్ల పెంపకం పెంపకం కోసం షెడ్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాల కోసం ఉత్సాహవంతులైన రైతులు ఆయా గ్రామాల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా జరిగే పనులపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుందని, కూలీలు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## జిల్లాలో తహసీల్దార్ల నియామకం, బదిలీలు...

**- ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

జిల్లాలో ఐదుగురు అధికారులకు బదిలీలు, మరో ఐదు గురు అధికారులకు నియామక ఉత్తర్వులు కలెక్టర్ జారీ చేసారు. జగదీశ్వర ప్రసాద్: తహసీల్దార్, భద్రాచలం (చంద్రుగొండకు బదిలీ), స్వర్ణ: సూపరింటెండెంట్ (ఓఎస్ఈ) కలెక్టరేట్ (అన్నపూరెడ్డిపల్లి తహసీల్దార్గా బదిలీ), కె. రవి కుమార్: తహసీల్దార్, ఎల్లందు (కలెక్టరేట్లో పని చేయడానికి బదిలీ), కె. నాగరాజు: నాయబ్ తహసీల్దార్, సుజాతానగర్ (చుంచుపల్లి తహసీల్దార్గా ఎఫ్ఏసీ గా ఉంచబడ్డారు). ఎ. మణిధర్: నాయబ్ తహసీల్దార్, అశ్వాపురం (భద్రాచలం ఐటీడిఏ లో స్పెషల్ నాయబ్ తహసీల్దార్గా బదిలీ), బదిలీ అయినా తహసీల్దార్లు తక్షణమే విధుల్లో చేరి సమ్మతి నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. రాబోయే జనగణన, ఓటర్ల జాబితా పరిశీలన, జిల్లా పరిపాలనను బలోపేతం చేయడానికి ఈ చర్యలు తీసుకున్నారు. కె. సూర్యనారాయణ తహసీల్దార్ (ప్రోటోకాల్) కలెక్టరేట్లో ఖాళీగా ఉన్న పోస్టుకు పోస్ట్ చేయబడ్డారు. ఇల్లందు తహసీల్దార్గా పని చేయడానికి డిప్యూట్ చేయబడ్డారు. జి. సూర్య ప్రకాష్ తహసీల్దార్, కరకగూడెం ఖాళీగా ఉన్న పోస్టుకు పోస్ట్ చేయబడ్డారు. అశ్వాపురం తహసీల్దార్గా పని చేయడానికి డిప్యూట్ చేయబడ్డారు. డి. కిషోర్ అశ్వారావుపేట ఖాళీగా ఉన్న పోస్టుకు తహసీల్దార్గా పోస్ట్ చేయబడ్డారు. జి. శ్రీనివాస్ రెడ్డి పినపాక ఖాళీగా ఉన్న పోస్టుకు తహసీల్దార్గా పోస్ట్ చేయబడ్డారు. బి. సంధ్యా రాణి, తహసీల్దార్, చంద్రగుండా ఆళ్లపల్లి తహసీల్దార్గా పని చేయడానికి డిప్యూట్ చేయబడ్డారు.

# పి.హెచ్.సి పనులను శరవేగంగా పూర్తి చేయాలి

**మెరుగైన వైద్య సేవలందించేందుకు చర్యలు**

**జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ వెల్లడి**

*నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరమ్మతుల పనులను శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ ఆదేశించారు. శనివారం చెరువుమాధారం, నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్స్ ను ఆమె ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. తొలుత చెరువుమాదారం గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసి ప్రారంభంకు సిద్ధంగా ఉంచాలని ఆమె ఆదేశించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. హాస్పిటల్ వరకు సీసీ రోడ్డును ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం, నేలకొండపల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ లో పారిశుద్ధం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. హాస్పిటల్ చుట్టూ ప్రహరీ నిర్మాణం ను చేపట్టాలని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలిగేలా సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి శివ, పీఆర్ ఏఈ ప్రసాద్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ, డాక్టర్ కే.రాజేష్, డాక్టర్.శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# చెరుకు రసంలో అనేక పోషకాలు.

**చెరుకు రసం తాగడంలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు.**

**ఎండ వేడిమిని తట్టుకోలేక ప్రజలు చెరుకు రసం వైపు పరుగులు.**

**ఆరోగ్యానికి చెరుకు రసం మంచిది.**

**ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి భూక్యా రాములు**

*.ఏన్కూ రు,ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

చెరుకు రసం గురించి చెప్పాలంటే..ఇది కేవలం తీపి రసం కాదు..శరీరానికి శక్తినిచ్చే సాధ్యమైన వర్ధన మే! పాతకాలంలో మన పూర్వీకులు చెరుకు పీ క్కు తినేవాళ్లు.తర్వాత గానుగతో చెరుకు పిండి..రసాన్ని తీసి తాగడం ప్రా రంభించారు.నేడు మిషన్ లతో వేగంగా తీయొచ్చు కానీ పాత విధానములో రుచి కాస్త అదుర్స్ ! వేసవి కాలంలో సహజంగానే చాలామంది చల్లని మార్గా లను ఆశ్రయిస్తుంటారు.వేసవి తాపం నుంచి తట్టుకునేందుకు కొబ్బరి బోండా లు..శీతల పానీయాలు..చల్లని నీళ్లతో పాటు చెరుకు రసం కూడా ఎక్కువగా నే తాగుతారు.మండే ఎండల నుంచి ఉపశమనాన్ని అందించడంలో చెరుకు రసం ఎంతో మేలు చేస్తుంది.దీంతో శరీరానికి చలువ చేసే గుణాలు ఉంటా యి.అందువలన చెరుకు రసాన్ని సేవిస్తే శరీరం చల్లగా మారుతుంది.కల్తీ లే కుండా స్వచ్ఛమైన పానీయాలలో కొబ్బరి బొండం.. తరువాత రెండో స్థానం చెరుకు రసానికి చెందుతుంది.వేసవికాలంలో ప్రతి ఒక్కరికి ముందుగా గుర్తు కు వచ్చేది తీయని చెరుకు రసం..మండలంలో ఎక్కడ చూసినా చెరుకు రసం స్టాల్స్ కనిపిస్తున్నాయి.చెరుకు రసం ఇష్టపడని వారు ఉండరనే చెప్పొచ్చు.. పిల్లలు నుంచి పెద్దల వరకు అందరూ చెరుకు రసాన్ని ఇష్టంగా సేవిస్తారు.వేస వి నుంచి ఉపశమనాన్ని పొందడంతో పాటు ఆరోగ్యానికి కూడా చెరుకు ర సం ఎంతో మేలు చేస్తుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.నిజానికి చెరు కు రసం..పంచదార..బెల్లం వీటన్నింటికి ముడి సరుకు చెరకు గడలే..కానీ పంచదార ఏరకంగా గాను ఆరోగ్యానికి మంచిది కాదని..ప్రత్యామ్నాయంగా బెల్లం వాడటం ఉత్తమమని పరిశోధనలు చెబుతున్నాయి.కానీ చెరుకు రసం మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు.వేసవి ఎండల తీవ్రతకు ఉష్ణో గ్రత పెరుగుతున్నాయి.దీంతో ప్రజల శీతల పానీయాల వైపు చూస్తున్నారు.వి విధ పనుల నిమిత్తం బయటకెళ్లే వారికి ఈఎండలతో తిప్పలు తప్పడం లేదుదీంతో వీరంతా ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందటానికి చెరుకు రసం తీసుకోవడానికి మొగ్గు చూపుతున్నారు.వేసవిలో దాహార్తి నుంచి ఉపశమనా నికి ద్రవ పదార్థాలు ఎంతగానో ఉపయోగపడతాయి.మనకు లభ్యమయ్యే వాటిలో చెరుకు రసం చాలా ప్రాముఖ్యత కలిగి ఉంది.కావలసిన పోషకాల ను అందిస్తుంది.ఎండాకాలంలో రోడ్డు మీద వెళ్తుంటే చెరుకు రసం స్టాల్స్ ద ర్శనమిస్తుంటాయి.తక్కువ ధరకు దొరికే చెరు కు రసం తాగేందుకు ప్రతి ఒక్క రు ఆసక్తి చూపుతుం టారు.వేసవిలో ఎక్కడ చూసినా జ్యూస్ సెంటర్లో..చెరు కు రసాల స్టాల్స్ కనిపిస్తుంటాయి.చెరుకు రసం తాగడంతో అనేక ఆరోగ్య ప్ర యోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

అల్లం..నిమ్మకాయ చెరుకు గడల మధ్యలో ఉంచి..కొద్దిపాటి ఐస్ ముక్కలను వాటికి జోడించి ఒ క గ్లాస్ చెరుకు రసంను తీసుకొని అలా గొంతులో దిగుతూ ఉంటే శరీరంలోని వేడి అలా చల్లబడుతుంటే ఆఆనందం ఎన్నిలక్షలు ఇచ్చిన సరిపోదనే చెప్పొ చ్చు.చెరుకు రసమును పూర్తిగా సహజంగానే స్టాల్స్ ఏర్పాటు చేసుకున్న వా రు ఇవ్వడము..కావలసినంత చెరుకు రసం..మన ఎదురుగానే ఎన్నో పోషకా లు..విటమిన్లు ఉన్న దానిని గొంతులోకి వేసుకోగానే శరీరంలోని వేడిని తగ్గిం చడంతో ప్రజలు చెరుకు రసం వైపు పరుగులు లంకించుకుంటున్నారు.మ ధ్యాహ్నం ఎండ వేడి మితో ప్రజలు అల్లాడిపోతూ..మధ్యాహ్నం సమయంలో ఎండ వేడిమికి ప్రజలు బయటకు రావాలంటే బెంబేలెత్తిపోతున్నారు.ఆయా వ్యక్తిగత పనుల నిమిత్తం బయ టకు వచ్చిన ప్రజలకు ఎండ వేడికీ అల్లాడి పోతున్నారు.దీంతో చిన్నపాటి చెట్టు నీడ ఉన్న ప్రాంతాలలో చెరకు రసం స్టా ల్స్ దగ్గర చెరుకు రసంతో దాహం తీర్చుకోవడాని కి ప్రజలు గుమిగూడుతు న్నారు..తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న..చెరుకు రసం వైపు ఎండ వేడిని తట్టుకోలేని ప్రజలు పరుగులు తీస్తున్నారు.పోషణకు ఆసరాగా నిలుస్తున్న చెరుకు రసం..ఎన్నో రకాల శీతల పానీయాలు ఉన్నప్పటికీ ఎండాకాలంలో మాత్రం చెరుకు రసాని కీ ప్రత్యేకమైన స్థానం ఉందనే చెప్పాలి.కంటికి ఎదురుగా ఉన్న చెరుకు గడల నుండి యంత్రం ద్వారా రసాన్ని తీసి..తాజాగా రసాన్ని అందించడం.. అలాగే చెరుకు రసంలో పోషకాలతో పాటు విటమిన్లు అధికంగా ఉండడంతో ప్రజలు సైతం చెరుకు రసం పై మక్కువ చూపుతున్నారు.ఇంకా చెప్పాలంటే శరీరంలో వేడిగా ఉన్న సమయంలో మన పెద్దలు కాస్త బెల్లం ముక్కను నోట్లో వేసుకొని చప్పరించాలని..శరీరంలోని వేడి కి ఎట్ల తీసుకున్న సమయంలో బె ల్లం నీటిని తాగాలని చెబుతుంటారు.అలాంటి ఎన్నో పోషకాలు..విటమిన్లుఉ న్న చెరుకు రసాన్ని సేవించేందుకు పిల్లలు..పెద్దలతో పాటు వృద్ధులు..సైతం మక్కువ చూపుతున్నారు.చెరుకు రసం ధర కేవలం ఒక గ్లాసు 20 రూపాయ లు ఉండటంతో దీంతో చెరుకు రసం స్టాల్స్ ను..దుకాణాలను ఏర్పాటు చేసు కున్న వారి పోషణకు ఎంతో ఆసరాగా నిలుస్తుండటం మరో విశేషం.ఆరోగ్యానికి చెరుకు రసం మంచిది..భూక్యా రాములు.ప్రభుత్వ ప్రాథమిక వైద్యాధికారి. ఏన్కూరు.చెరుకు రసం తాగడంతో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది.చెరుకు రసంలో విటమి న్లు..ఖనిజాలు మెండిగా లభిస్తాయి.శరీరాన్ని త్వరగా చల్లబరిచే గు ణం కలిగి ఉం టుంది.ఎండాకాలంలో చెరుకు రసం తాగితే..వేసవి తాపాన్ని త గ్గించి..శరీరానికి తిరిగి శక్తిని అందిస్తుంది.






# హోటల్స్ పై టాస్క్ ఫోర్స్ దాడులు ఆరు సిలిండర్స్ స్వాధీనం

*నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న హోటల్స్ పై టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు చేశారు. మండల కేంద్రమైన నేలకొండపల్లి గ్రామం నందు పలు హోటల్స్ లో గృహా అవసరాలకు వినియోగించే సిలిండర్స్ ను వినియోగిస్తున్నారనే సమాచారం మేరకు శనివారం ఈ దాడులు నిర్వహించారు. రెండు హోటల్స్ పై దాడులు చేయగా కమర్షియల్స్ సిలిండర్స్ ను వినియోగించాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా గృహావసరాలకు వినియోగించే ఆరు గ్యాస్ సిలిండర్స్ ను గుర్తించారు. వాటిని స్వాధీనం చేసుకుని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఈ దాడులలో టాస్కోర్స్ ఎస్సై రఘు, సిబ్బంది పాల్గొన్నారు.

# సైడ్ డ్రైయిన్స్ ను పరిశీలించిన డీఈఈ

*నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ నందు గల పలు వార్డులలో శనివారం పంచాయతీరాజ్ డీఈఈ టి.వంశీ పర్యటించి నూతనంగా చేపట్టనున్న సైడ్ డ్రెయిన్ లను పరిశీలించారు. ఇంతకు ముందు నిర్మించిన సైడ్ డ్రైయిన్స్ ను తనిఖీ చేశారు. అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్షి ్మ, పంచాయతీరాజ్ ఏఈ ప్రసాద్, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకు తీవ్రతరమవుతున్న ఎండలు

**అధిక ఉష్ణోగ్రతలతో అల్లాడుతున్న ప్రజలు**

*కారేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త*

సింగరేణి మండలంలోని పలు ప్రాంతాలలో గతవారం రోజులుగా ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో పెరగడంతో జనం ఎండ వేడిమికి అల్లాడుతున్నారు ఉదయం నుండే భానుడి ప్రతాపం చూపడంతో వృద్ధులు, పిల్లలు వేసవి తీవ్రత, వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు వగటి ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలపైన నమోదు కావటంతో కారేపల్లిలో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా ఉన్నాయి.. ఇతర గ్రామాల నుండి మండల



కేంద్రానికి వచ్చే శీతలపానియాల వద్ద గుమిగూడుతున్నారు. ఎండలు మండే కొద్ది విద్యుత్ వినియోగం అధిక కావటంతో అనేక గ్రామాలలో ప్రజలు ప్యాన్లు, కూలర్లు, ఏసిల వినియోగం మరింత పెరగడంతో ఎండ వేడిమికి ట్రాన్స్ ఫార్మర్లు పేలుతున్నాయి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో ఉక్కపోతతోనానా ఇబ్బందులు వడుతున్నారు. వేసవి తాపానికి తట్టుకునే క్రమంలో ప్రజలకు మండల వైద్యాధికారులు వలు సూచనలు చేస్తూ రోజు తాగే నీటికన్నా అదనంగా రెండు లీటర్ల నీరు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. వడదెబ్బ తగలకుండా పలు జాగ్రత్తలు తీసుకోవడం తోపాటు చిన్నారులు 65 ఏళ్లు పై బడినవృధ్ధులు ఆరోగ్యవిషయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు ఉదయం 11 నుండి. సాయంత్రం 4 గంటల వరకు బయట ప్రయాణాలు చేయవద్దని మనిషి శరీరం 37 డిగ్రీల ఉష్ణోగ్రత వరకు భరిస్తుందని ఆపై అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలుపుతున్నారు

# మొక్కజొన్న రైతులకు బాసట

**- మద్దులపల్లి మార్కెట్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం**



**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త :**

రైతులు పండించిన ప్రతి గింజకూ మద్దతు ధర కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనితతో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**- పలు శుభకార్యక్రమలకు హాజరు**

కూసుమంచి మండలం లోక్య తండా గ్రామంలో జరిగిన పలు వివాహ వేడుకలకు తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో లబ్ధిదారుడు దండి రామారావు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమానికి దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రపంచమంతటా శాంతి సౌరబాలు వెల్లివిరియాలి

**- ఉమ్మడి జిల్లా ఆర్‌సిఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**

**- సమాజంలో శాంతిని పరిరక్షించడం మనందరి బాధ్యత...**

**- తుంబూరి దయాకర్ రెడ్డి**

**- చైతన్యపరిచిన ఐక్య క్రైస్తవ సంఘాల రన్ ఫర్ జీసస్ ర్యాలీ**

**- హాజరైన ఫాదర్స్, పాస్టర్స్, క్రైస్తవ సంఘాల బాధ్యులు**






**ఖమ్మం కల్చరల్,ప్రభాతవార్త,ఏప్రిల్ 4:**

ప్రపంచమంతటా శాంతి సౌరబాలు వెల్లివిరియాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ సి ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ తెలియజేశారు. ఐక్య క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం స్థానిక పెవిలియన్ గ్రౌండ్లో రన్ ఫర్ జీసస్ ర్యాలీ ప్రారంభోత్సవంలో బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశ్చిమ తూర్పు దేశాలలో యుద్ధాల వలన ప్రపంచమంతటా శాంతికి విఘాతం కలుగుతుందని, ప్రపంచంలోని ప్రజలందరూ నిత్యవసర సరుకులు దొరకని పరిస్థితులు ఏర్పడుతున్నాయని ,ఈ యుద్ధ వాతావరణం వెంటనే సమసిపోవాలని ఆకాంక్షించారు. లోక రక్షకుడైన ఏసుప్రభువు బోధనలలో మనకు నేర్పిన శాంతి, సమాధానం,కరుణ, పరోపకారం గుణాలను పెంపొందించుకోవాలని , ఇతరుల పట్ల ఆప్యాయతలు, క్షమాగుణం ఉండాలని తెలిపారు. సర్వోత్తమ న్యాయస్థానం సుప్రీంకోర్టు దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తించేలా తమ తీర్పును పునః సమీక్షించుకోవాలని కోరారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో శాంతిని పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. క్రైస్తవుల లోని అన్ని సంఘాలు ఐక్యంగా రన్ ఫర్ జీసస్ ను నిర్వహించడం అభినందనీయం అని తెలిపారు. ఐక్య క్రైస్తవుల సంఘం కన్వీనర్ పాస్టర్ రమేష్ మాట్లాడుతూ రన్ ఫర్ జీసస్ కార్యక్రమానికి ఖమ్మం నగరంతో పాటు పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి తదితర ప్రాంతాలకు చెందిన మత గురువులు పలు క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొనడం క్రైస్తవ సంఘాల ఐక్యతను ప్రతిబింబిస్తున్నదని తెలియజేశారు. దాదాపు వెయ్యి మంది క్రైస్తవులతో స్థానిక పెవిలియన్ గ్రౌండ్ నుంచి బయలుదేరిన రన్ ఫర్ జీసస్ ర్యాలీ మయూరి సెంటర్, పాత బస్టాండ్ రోడ్, వైరా రోడ్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఐక్య క్రైస్తవ సంఘాల కన్వీనర్ పాస్టర్ రమేష్, ఐక్య క్రైస్తవ సంఘాల ప్రతినిధులు వికారి జనరల్ ఫాదర్ టి శౌరి, ఫాదర్ సురేపల్లి ఐజక్, ఫాదర్ విజయ్ కుమార్, పాస్టర్ పల్లా రవి కిషోర్, పాస్టర్ జాకబ్ ,సంఘ పెద్దలు ముత్తమాల ప్రసాద్, కొమ్ము ప్రసాద్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం చేపట్టాలి

**- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**- పాల్గొన్న కలెక్టర్ అంకిత్**




**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని వేగవంతం చేయడానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో సహకరించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాదు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మండలాల వారీగా ఇప్పటికే అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు (ఏఈఆర్ఓలు), బూత్ లెవెల్ అధికారులకు బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకంపై సమావేశాలు నిర్వహించినందున, ఎస్ఐఆర్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి రాజకీయ పార్టీల ప్రతినిధుల సహకారం తీసుకోవాలని సూచించారు. ఇంకా సమావేశాలు జరగని ప్రాంతాల్లో వెంటనే సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బూత్ లెవెల్ అధికారులు సంబంధిత యాప్‌పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని, ఓటరు



వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు .ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతి ఇప్పటికే 61.25 శాతానికి చేరుకుందని తెలిపారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం పెంచి బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, ఖచ్చితత్వంతో సాగేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడే ఫైనల్ మ్యాచ్...

**- ఖాకీ జట్టుతో తల పడనున్న శంభో జట్టు..**

**కొత్తగూడెం టౌన్, మార్చి 4 ప్రభాతవార్త:**




కొత్తగూడెం ఛాంపియన్స్ ట్రోఫీ క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. గత పది రోజులుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరుగుతున్న ఈ పోటీలు క్రీడాకారులను మరింత ఉత్సాహపరుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరగనుంది. వివిధ జట్లపై ఆడి గెలుపొందిన ఖాకీ 11, శంభో 11 జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి. ఆదివారం ఉదయం 9 గంటల నుండి 20 ఓవర్ల నిబంధనతో ఈ రెండు జట్లు ఫైనల్లో తలపడనున్నాయి. ఇందుకోసం నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహేష్, భాస్కర్, నానీ, చినబాబు, మని కుమార్, రవి సబ్బానీ, నాగి, రిజవాన్ ఖాజా, వేణుగోపాల్, రమేష్ ఓజి, అప్పన్న, జింక, అశోక్, జోసెఫ్, అనిల్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి చర్యలు తీసుకోవాలి

**- నిర్దిష్ట గడువులో మరమత్తు పూర్తి చేయాలి...**

**- ఆదేశించిన కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లాలోని అన్ని ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యశాఖ అధికారులతో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆసుపత్రుల పనితీరు, అభివృద్ధి పనులు, ఆరోగ్యశ్రీ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలవుతున్న ఆరోగ్యశ్రీ సేవలపై పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రుల పరిధిలో కొనసాగుతున్న నూతన నిర్మాణాలు, మరమ్మత్తుల పనుల పురోగతిని సమీక్షించి, పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆసుపత్రి వారీగా సూపరింటెండెంట్ల నుండి సమాచారం సేకరించి, ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలు, సిబ్బంది కొరత, వైద్యుల లభ్యత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. అవసరమైన సిబ్బంది, వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మరుగుదొడ్ల మరమ్మత్తుల అవసరాన్ని సూపరింటెండెంట్ తెలియజేయగా, వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని పనులను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న అత్యాధునిక వైద్య సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, పేద ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రులపైనే విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల వివరాలను సమీక్షించి, అవసరమైన చోట సేవలను మరింత మెరుగుపరచాలని తెలిపారు. ప్రతి ఆసుపత్రిలో పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు తగిన శానిటేషన్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని బ్లడ్ బ్యాంకుల పనితీరు, రక్త నిల్వల వివరాలను పరిశీలించి అత్యవసర సేవలకు ఎటువంటి లోటు లేకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేయాలని, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా పర్యవేక్షణ, తనిఖీలు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో నమోదు అవుతున్న సికిల్ సెల్ అనీమియా కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, కేసుల అధికత ఉన్న మండలాలు, పరీక్షల నిర్వహణ విధానం, కిట్ల లభ్యతపై పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఓ రవిబాబు, ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

**పనిచేసే వారికే తగిన ప్రాధాన్యత కల్పిస్తాం**
**ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తాం**
**పార్టీని మరింతగా బలోపేతం చేస్తాం**
**కాంగ్రెస్ కంచుకోట చరిత్రను ఎన్నటికీ జరగనివ్వం**
**తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య స్పష్టం చేశారు. కామేపల్లి మండ లం పాత లింగాల గ్రామంలో శనివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. పార్టీ శ్రేణుల కు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా మని, వారి కష్టసుఖాల్లోనూ పాలుపంచు కుంటామని అన్నారు. పార్టీలో కష్టపడి ప ని చేసే వారికి పదవులలో తగిన ప్రాధా న్యతను కల్పిస్తామన్నారు. పార్టీలో నెలకొన్న సమస్యలను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పార్టీ పెద్దలతో చర్చించి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఎవరు కూడా అధైర్య పడద్దని, తము అం డగా ఉంటామని అన్నారు. భారీగా హాజరై న పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు మద్దినేని రమేష్ బాబు, రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, సర్పం చులు లకావత్ సునీత, జి. భాష, మండల నాయకులు దేవేండ్ల రామకృష్ణ, నల్లమో తు వెంకట నరసయ్య, బోడ రాజేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దొడ్డ వేణు, సర్పంచులు ఇట్ట శ్రీనివాస రావు, దారావత్ అనురాధ, భూమిక, కిన్నెర సుజాత, రెడ్యా, మాలోత్ బావ్ సింగ్, నాయకులు గుగులోత్ గోపి, వినోద్, నాగయ్య, విశ్వనాథం, చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# కామేపల్లి లో ఈస్టర్ డే కు ముస్తాబైన చర్చిలు

## వేడుకలకు స్వాగతం పలికిన క్రైస్తవ సోదరులు

*కామేపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త :*

లోకరక్షకుడైన ఏసుక్రీస్తు ప్రపంచ మానవాళి పాపవిమోచనకై తన 33వ, ఏట శిలువపై సజీవ మరణం పొంది తిరిగి మూడవ రోజు సజీవంగా లేవడంను పురస్కరించుకొని ఆదివారం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్స వాలతో నిర్వహించనున్న ఈస్టర్ వేడుకలకు రామేపల్లి మండలంలో వివిధ చర్చిలు ముస్తాబైయ్యాయి. వేడుకలను పురస్కరించుకొని ఇప్పటికే రంగులు, విద్యుత్ దీపాలలో చర్చిలను క్రైస్తవ సోదరులు ముస్తాబు చేశారు. ఉపవాసాలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తూ వేడుకలకు స్వాగతం పలుకుతున్నారు. దీంతో మండల వ్యాప్తంగా పండుగ వాతావరణంతో పాటు, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉపవాసాల ప్రక్రియ ముగియడం. జీసస్ పునరుత్థానం చెందటంతో మండల వ్యాప్తంగా క్రైస్తవ సోదరుల్లో ఆనందోత్స వం నెలకొంది. కామేపల్లి, కొత్త లింగాల ఆర్. సి. యం చర్చిలలో విచారణ గురువులు రెవ. రెండ్ జి. ప్రవీణ్ కుమార్, వినయ్ జోసెఫ్, కామేపల్లి పరిశుద్ధ పౌలు దేవాలయం, గోపాలపురం నిరీక్షణ ప్రార్థన మందిరం, కల్వరి గ్రేస్ మినిస్ట్రీన్ లో పాస్టర్లు, నేతృత్వంలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు కొనసాగాయి. సృష్టి కర్త ఏసుక్రీస్తు మానవాళి పాప పరిహార్థమై సజీవ మరణం పొంది తిరిగి జన్మించిన ఈస్టర్ డే ను పురస్కరించుకొని క్రైస్తవ సోదరులకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోకులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. క్రైస్తవ సోదరులు వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్స వాలతో కలిసికట్టుగా జరుపుకోవాలని కోరారు. జీవన్ సందేశానికి అనుగుణంగా సత్ప్రవర్తనతో జీవించి అందరికి ఆదర్శంగా నిలవాలని వారు అన్నారు.







# శభాష్...గౌడన్న

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

హెల్మెట్... హెల్మెట్... హెల్మెట్... జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా ఇటీవల పోలీసులు నిత్యం హోరెత్తిస్తున్న ప్రచార కార్యక్రమం. జిల్లా ఎస్పీ తీసుకున్న ప్రత్యేక కార్యాచరణ నేపథ్యంలో హెల్మెట్ ధారణ తప్పనిసరి అన్న నినాదంతో జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని గ్రామాల్లో గత కొన్ని



రోజులుగా పలు కార్యక్రమాలతో అవగాహన కలిగిస్తున్న వ్యవహారం నిత్యం మనం గమనిస్తున్నదే. పోలీసులు చేస్తున్న ఈ ప్రయత్నానికి స్పందిస్తున్న ద్విచక్రవాహనదారులు కొత్తగా ఎవరు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తూ కనిపిస్తున్నా అది చూసి పోలీసులు ఆనందంతో పొంగిపోతున్నారు. వాహనదారుల్లో వస్తున్న చైతన్యాన్ని స్వాగతిస్తూ అభినందిస్తున్నారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకాల మేరకు గూడూరు సిఐ వినయ్‌కుమార్ నేతృత్వంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల్లోని గ్రామాల్లో కూడా హెల్మెట్ ధారణ గురించి అవగాహన కల్పిస్తున్నారు. ఇందుకోసం గ్రామాల్లో పర్యట ిస్తున్న తరుణంలో శనివారం ఉదయం గూడూరు మండలంలోని గాజుల గట్టు గ్రామంలో ఓ గీతాకార్మికుడు కల్లుగీసేందుకు తన ద్విచక్రవాహనంపై వెళుతూ హెల్మెట్ ధరించి ఉండడాన్ని సిఐ వినయ్‌కుమార్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిలు గుర్తించారు. వెంటనే తమ వాహనాలను అక్కడ ఆపి దిగి వెళ్లి హెల్మెట్ ధరించి ద్విచక్రవాహనంపై వెళుతున్న గీతాకార్మికుడితో మాట్లాడి అతడిని అభినందించారు. ద్విచక్రవాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ప్రమాద సమయంలో ప్రాణాపాయానికి దూరంగా ఉండాలని, అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసారు. ద్విచక్రవాహనదారుల భద్రత గురించి పోలీసులు చేపడుతున్న ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని పౌరులందరు స్వాగతించి సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# హుసేన్‌నాయక్‌కు జెఏసి వినతిపత్రం

*గూడూరు, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

త్వరలో జరగనున్న అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా గూడూరును అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ సాధన జెఏసి ప్రతినిధులు జాతీయ



ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శనివారం ఓ వివాహ వేడుకకు హాజరైన హుసేన్‌నాయక్‌ను కలిసిన జెఏసి ప్రతినిధులు తమ విజ్ఞాపన పత్రాన్ని ఆయనకు అందజేసారు. గతంలో సమితి, తాలుకా కేంద్రంగా ప్రస్తుం మండల కేంద్రంగా కొనసాగుతున్న గూడూరును అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా గుర్తించాలని వినతిపత్రంలో కోరారు. సబ్‌డివిజన్, డివిజన్ స్థాయి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రులు ఉన్న గూడూరు కేంద్రంగా ప్రజలకు ప్రభుత్వ పాలనను అందిస్తున్నదని, ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గూడూరును అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ మెరెడ్డి సురేందర్‌తో పాటు పలువురు జెఏసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# సిఐ ని కలిసిన ఏ టీ ఎఫ్ నాయకులు

*కొత్తగూడ, ఏప్రిల్ 4, ప్రభాతవార్త*

గూడూరు సిఐ గా నూతన భాద్యత లు చేపట్టిన వినయ్ కుమార్ ను తుడుందెబ్బ, ఏటీఎఫ్ నాయకులు కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. గూడూరు సర్కిల్ లో ప్రజల సమస్యలు, నిరుద్యోగ యువత పట్ల ఆసక్తి చూపాలని ఇంకా పలు సమస్య లు పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సిద్దబోయిన బిక్షం, గట్టి సమ్మయ్య, ఆదివాసీ ఉద్యోగ, విద్యార్థి సంఘాల నాయకులు దనుసరి లక్ష్మిప్రసాద్, వజ్జ జయందర్ పాల్గొన్నారు.